యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరి మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
అన్నివూళ్లలో సరుకువ్యాపారులవద్ద దొరకును

Reg No. 1118

విశిష్టత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 26-5-1944 No. 74

నా వాక్యములనుచించి, మాటలనుతుంచి తమ కనుకూలముగ అపార్థము చేసినారు

నేరారోపకులూ, పోలీసువారూ, జైలరూ ముగ్గురూ ఒక్కరే!

టాటన్‌హాము కరపత్రంపైన గాంధిజీ ఖండనము

"ఆగస్టు అల్లరులకు కాంగ్రెసుబాధ్యత" అనే ప్రభుత్వప్రచురణకు మహాత్ముడు ఇచ్చిన సమాధానంలో ప్రధానభాగాన్ని ఈ క్రింద ప్రచురిస్తున్నాం.

నిర్బంధమకాం, జూలై 15, 43.

భారతప్రభుత్వ హోండిపార్టుమెంటు అడిమనల్ కార్యదర్శికి

"1942-43 లో జరిగిన అల్లరులకు కాంగ్రెసుబాధ్యత" అని భారతప్రభుత్వంవారు ప్రచురించిన పుస్తకం ప్రతి నాకు ఒకటి పంపవలసిందని మార్చి 5 వ తేదీన వ్రాశాను. ఏప్రిల్ 13 వ తేదీన ఒకప్రతి నాకు చేరింది అందు అక్కడక్కడ ఎర్రసిరాతో మార్కుపెట్టి వున్నాయి. అందుకొన్ని తప్పకుండా చూడవలసినవి.

ఆ పుస్తకంలో కాంగ్రెసుపైనా, నాపైనా గావించిన ఆరోపణలు "తొలిమాట"లో వ్రాసినట్లు సాక్ష్యానికి సందర్భం వున్నట్లు లేదు. ఆసాక్ష్యం ఏదో ప్రజలకు చూపించలేదు. ఈ ఆరోపణలు పూర్తిగా ఆ పుస్తకంలో ప్రచురించిన వాంశాలపైనే ఆధారపడి వున్నా యనుకోవలసివస్తోంది.

'తొలిమాట' కూడా చాలా ముక్తసరిగావుంది. క్రింద టాటన్‌హాం సంతకం కనిపిస్తోంది. తేదీ ఫిబ్రవరి 13 అని వుంది. అంటే నేను ప్రాయోపవేశంప్రారంభించిన మూడోరోజున అన్నమాట. ఆ తేదీ చాలా చెడ్డరోజుగా చూశారు. అయినా నాకోసమని ఒకపుస్తకంవ్రాసి, ఆ సమయంలోనే ఎందుకు ప్రచురించాలి. 'తొలిమాట'ఇల్లా ప్రారంభమౌతోంది. "అ. భా. కాంగ్రెసు సంఘంవారు ఆగస్టు 8 వ తేదీన ప్రజోద్యమాన్ని ప్రారంభించవలసిందిగ చేసిన తీర్మాన ఫలితంగా అల్లరులు జరిగినయి. అందుకు గాంధీగారు కాంగ్రెసు కార్యసంఘంవారు బాధ్యులనేందుకు చాలాఆధారాలు దొరికాయి. కొంతమంది వాటిని ప్రచురించవలసిందని కోరగా కోరగా వాటి సమీక్షను ప్రకటించటానికి ప్రభుత్వంవారు ఇప్పుడు పూనుకున్నారు."

2 వ పేజీ చూడుడు

అంధ్రకాంగ్రెస్ సర్క్యులర్: గాంధిజీఅభిప్రాయం

'గాంధిజీతో ఉత్తర ప్రత్యుత్తరాలు' అంటూ ప్రభుత్వ అధ్వర్యం క్రింద 125 పేజీల గ్రంథం ప్రకటితమైంది. ఆగస్టు 1942 నుంచి ఏప్రిల్ 1944 వరకూ గాంధిజీకి, గవర్నమెంటుకూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు. ఒక్కకస్తూరి బా చికిత్సవిషయమై జరిగినవి వినా అన్నీ యిందులో పొందుపరుపబడినవి. టాటెన్‌హామ్ కరపత్రానికి గాంధిజీవ్రాసిన జవాబు 78 పేజీలుపుంది. అనుబంధాలతోచేర్చి అసలు లేఖ మాత్రము 38 పేజీలు ఉన్నది. 77 పేరగ్రాపులు క్రింద ఈ లేఖ విభజింపబడినది. ఈ 38 పేజీల సమాధానం నుంచి చాలా భాగం ఇదివరకే ప్రకటింపబడింది. మరి కొంత భాగం (లేఖ మొదటి భాగం) నేడు ప్రకటింపబడుచున్నది.

టాటాహామ్ కరపత్రంలోని ప్రతి ఆరోపణనూ తీసుకొని - కాంగ్రెసు - తాను - ఏ విధంగా నిర్దోషులో ఋజువు చేస్తూ వచ్చారు.

'అల్లరులు' ప్రారంభమైనప్పుడు ప్రభుత్వంవారు కాంగ్రెసు దౌర్జన్యాన్ని తలపెట్టిందనీ - ఆగస్టులో జరిగిన సంఘటన అన్నీ అంతకు ముందు కాంగ్రెసు తలపెట్టినవే అని ఋజువు చేయడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సర్క్యులర్‌ను అప్పుడు ప్రభుత్వము ప్రకటించింది.

గాంధిజీ ఆ సర్క్యులర్ విషయమై ఇలా వ్రాస్తున్నారు;

"నా అరెస్టుకు ముందు (ఆసర్క్యులర్‌ను గురించి) నాకేమీ తెలియనందున అది 'సంచరించవాని ప్రదేశం' గానే నెంచుచున్నాను. అందుచేత ఆవిషయమై కొంత మినహాయింపులో మాత్రమే నేను వ్యాఖ్యానించగలను. ఆ కాపుదలలో ఆప్రాంతం మొత్తం మీద నిరపాయకరమైనదనే నేను భావించుచున్నాను."

'నాహృదయ వేదన స్వాతంత్ర్యం కోసమే'

"బ్రిటిషుప్రభుత్వానికి బదులు జపాన్ ప్రభుత్వాన్ని కొనితెచ్చుకుంటానని నాపై ఆరోపణచేస్తున్నారు. నా అహింసా విధానం ఇంత సంకుచితమైనదికాదనీ అకుంఠితమైనదనీ తెలియజేస్తున్నాను. బీభత్సాన్నిటిలో మరీ బీభత్స మనదగిన బ్రిటిషు నిరంకుశత్వాన్ని నిర్మూలించడానికి ఎన్ని యుద్ధ బీభత్సాలనైనా ఎదుర్కోడానికి సంసిద్ధుడనేనని "హరిజన్" పత్రికలో అతి విస్పష్టంగా వ్రాశాను. అంత విస్పష్టంగా వ్రాసినప్పటికీ, రచనలో ఇట్టి ఆరోపణకు అవకాశం కల్గకు కాపెర్లు కమ్మితే నేనానికనిపించను. బ్రిటిషు నిరంకుశత్వాన్నేగాదు. ఏనిరంకుశత్వాన్నిసహించను. నన్ను ఆపహించిన ఆవేదనను ఒకటేబకటి, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించాలన్నదే ఆ ఆవేదన."

గాంధి.

గాంధి-బిర్లా-మున్షీ చర్చలు

పూనా, జూన్ 24:— నేడు బిర్లా-మున్షీ గారలు గాంధిజీతో 90 నిముషాల సేపు చర్చించారు. దేశీయ రాజకీయ, ఆర్థికస్థితిని, బొంబై ప్రణాళికనుగూర్చి సంభాషణలు జరిగినవని తెలుస్తున్నది.

సంయుక్తరాష్ట్ర పరిస్థితిని డాక్టరు జవహర్‌లాల్‌గారు ప్యారీలాల్‌తో సాకల్యంగా నివేదించారని తెలుస్తున్నది.

సుశీలనాయర్ పంచగని ప్రయాణం

పూనా, జూన్ 24: డాక్టర్ సుశీలనాయర్, శాంతికుమార్ మొరార్జీ, జహంగీర్ పటేల్‌గారలతో కలిసి నేడు పంచగని వెళ్ళారు. గాంధిజీ అక్కడికి వెళ్లడానికి ముందు అక్కడ చేయవలసిన ఏర్పాట్లుచేయించే నిమిత్తం వీరు అక్కడికి వెళ్లుకున్నారు.

మహాత్మాజీకి వసతిగృహంగా ప్రస్తుతం కొన్నిభవనములను కొందరు ఇస్తామన్నారు. వీటిలో ఒకదానిని సుశీలనాయర్‌గారు గాంధిగారి వసతిగృహంగా నిర్ణయిస్తారు. ఆమె పూనా తిరిగి వచ్చిన తర్వాత గాంధిగారి పంచగనిప్రయాణం సంగతి నిర్ధారణ అవుతుంది. యు. ప్రె.

సర్ రాధాకృష్ణన్ గాంధిజీని చూస్తారు

పూనా జూన్ 24: మహాత్మా గాంధిగారిని పంచగనిలో డా. యస్. రాధాకృష్ణన్‌గారు కలుసుకుంటారని తెలుస్తున్నది.

బార్సీనుండి 10 మంది స్కూల్ పిల్లలు, పూనామండలంనుంచి 60 మంది కాంగ్రెస్ సేవకులు, బిసాపూర్ జైలునుండి విడుదలైన మరి కొందరు కాంగ్రెస్‌వాదులు గాంధిగారిని నేడు దర్శించారు. ప్రార్థన సమయంలో జనసమూహం నానాటికి హెచ్చుచున్నది. యు. ప్రె.

80 జర్మన్ నౌకలమునుపు!

లండన్, జూన్ 24:—లీహ్రీ, బొలోనురేవులలో జూన్ 14, 15 తేదీలను 80 జర్మనునౌకలు ముంచబడినవని బ్రిటిషు విమానశాఖ ప్రకటన.

ఆసియా ప్రజల స్వేచ్ఛ

జంగ్-కై, షేక్-వాలెస్ సంయుక్త ప్రకటన

చుంకింగ్, జూన్ 23: మార్షల్ జంగ్-కై-షేక్‌తో 3, 4 పర్యాయములు మాట్లాడినపిదప అమెరికా ఉపాధ్యక్షులుడు హెన్రీ వాలెస్ పత్రికాప్రతినిధులతో ఇట్లనెను. "నేను వచ్చినపని నెరవేరిందని ఇప్పుడప్పుడే చెప్పలేకున్నాను. కాని పరిస్థితి ఆశాజనకంగా వున్నదనే నాఅభిప్రాయం. మ్యిట్కీనా వశంకాగానే విమానాలద్వారా చైనాకు సప్లయిలు మరింత అధికం కాగలవు. ఈరవాణా కొనవైన అన్నిరకముల విమానములు వినియోగింపబడవచ్చును.

"లెజ్గోర్డ్ మిత్రబల అధీనం కావడం ముఖ్యమైనప్పటికీ, చైనా అవసరాలన్నిటిని తీర్చడానికి అదొక్కటే చాలదు. ఇంకా ఇతరమార్గాలను అన్వేషించవలెను. ఉదాహరణానికి, చైనా సముద్రపుతోవ్రాయ సప్లయి రవాణారై సుభద్రం చేసుకోవచ్చును." రాగల సంవత్సరంలో జపాను ఓడిపోతుందంటారా? అని విలేఖరు లడిగిన ప్రశ్నకు సమాధానంగా వాలెస్ ఇట్లనెను: "దూరప్రాచ్యంలో యుద్ధకాల పరిమితి యూరప్ రంగంలో మిత్రబలపురోగమనంపై ఆధారపడి వుంటుంది"

సంయుక్త ప్రకటన:

మార్షల్ జంగ్-కై-షేక్-హెన్రీ వాలెస్‌గారలు కలిసి ఈవిధంగా ఒక ప్రకటన చేయించారు: జంగ్-కై-షేక్, వాలెసుగారలు స్నేహభావంతో హృదయాలు విప్పి పరస్పరం సంభాషించుకున్నారు. ముఖ్య సూత్రములపై, ప్రధానాశయముల విషయంలో ఉభయులకు ఏకీభావమే వున్నట్లు ఈ చర్చలవల్ల తెలిసింది. జపానుపై యుద్ధంసాగించడం అతి ముఖ్యమని ఉభయత్రా అంగీకరించబడినది. వాలెస్ ప్రతిపాదించిన శాంతి సూత్రత్రయం ఆమోదించబడినది. మూడవ సూత్రంలో కొంత మార్పుజరిగింది. మార్పుచేసిన తర్వాత ఆ సూత్రం పాఠం: ప్రస్తుతం అధీన రాజ్యాలుగావుండే దేశాల స్వాతంత్ర్యాన్ని గురించేది. స్వపరిపాలనకు ఆ దేశాలను సిద్ధంజేసేటందుకై వలసిన చర్యలను (రాజకీయంగా, ఆర్థికంగా) అచిరకాలంలో గైకొనేది. దీనికై ఒక కాలపరిమితిని నిర్ణయించేది."

ఆసియాలో చైనా మూలస్థానం గుర్తించడమైంది. పసిఫిక్ శాంతినిర్మాణ వ్యవస్థలో చైనా ప్రాతిపద్య ప్రాముఖ్యం గమనించబడినది. అట్టి వ్యవస్థ పదిలతకు చైనా-అమెరికా స్నేహం, చైనా-రష్యా సద్భావం ముఖ్యమని ఉభయత్రా అంగీకరించబడినది. ప్రాబల్యపు మెట్టును అటూ, ఇటూ త్రిప్పే రాజకీయాలు శాంతి సోపానాలు కావు

విటెబిస్కుకై ఉగ్రపోరాటం

మాస్కో, జూన్ 24: విటెబిస్కుకై ప్రారంభమైన పోరాటం ఉగ్రముగా సాగుచున్నదనియు సోవియటు సైనికులు ఆ పట్టణాన్ని నిలుకడతో చుట్టుముట్టుచున్నదనియు మార్షల్ స్టాలిన్ ఉత్తరువు తెలుపుతోంది. జర్మనులు యీ నగరాన్ని మరో కర్జన్‌లాగా నిలబెట్టుకోవాలని ఆశించారు. కాని రెండు రష్యనుదళాలు దాన్ని అతికోదరగా చుట్టివేస్తున్నయి. ఈదళాలు యిప్పుడు 25 మైళ్ల దూరములో మాత్రమే యున్నయి. నగరం చుట్టూ 19 మైళ్ల రంగంలో గుట్టలు, అడవులు, బురద సేలలమధ్య భీకరపోరాటాలు సాగుచున్నయి. విటెబిస్కుదక్షిణాన 300 పైగా జనావాసములు రష్యనులు పట్టుకొన్నారు.

రెండురోజుల పోరాటంలో రష్యను సేనలు శత్రుశ్రేణిలో తాము కొట్టిన గండిని 50 మైళ్ల నిడుపున విస్తరించుకొని 15 మైళ్ల దూరం పురోగమించినయి. ఓర్షాదిశలోకూడా మన సేనలు డ్నీపరు ఉత్తరాన 12 మైళ్ల పొడవున, 9 మైళ్ల నిడుపులో శత్రు రక్షణలను భేదించాయి.



చెర్బోర్గ్ పరిసరాలలో జర్మనుల ఘోర ప్రతిఘటన

ప్రతి అంగుళానికీ భీకరయుద్ధం

చివరవరకు పోరాడవలసిందని నాజీ ఉత్తర్వు

లండన్, జూన్ 25:—చెర్బోర్గ్‌వద్ద ప్రతి అంగుళం మేరకోసం జర్మనుసేనలు భయంకరమైన ప్రతిఘటనను సాగిస్తున్నవి. ఈ పట్టణ సమీపంలోని నాల్గువందల అడుగుల ఎత్తైన పీఠభూమిపైన, డిచెట్టినదివద్ద, రేవువద్ద ప్రస్తుతం మరీ భయంకరంగా యుద్ధంసాగుతున్నదని "సుప్రీమ్" కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

జర్మనులు ప్రతికొండపైనా రక్షణలను నిర్మించుచున్నారు. పట్టణానికి పశ్చిమ నైరుతి దిశలగా వున్న కొండలపై నుంచి జర్మనులు ఘోరంగా ప్రతిఘటిస్తున్నారు.

ఘోరమైన బాహాబాహి యుద్ధం

గత రాత్రి అంతా చెర్బోర్గ్ పట్టణంవద్ద మహాఘోరమైన బాహాబాహి యుద్ధం జరిగిందని జర్మను ప్రకటన తెలియజేస్తున్నది. అనేక జర్మను రక్షణస్థానాలను వశపరచుకొని మిత్రసేనలు చెర్బోర్గ్ దుర్గంపైకి వస్తున్నవనీ, తమసేనలు పడువిడువకుండా ప్రతిఘటిస్తున్నవనీ కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

రెండుమైళ్లలో మిత్రసేనలు:

జర్మనులు భయంకరంగా ప్రతిఘటిస్తున్నప్పటికీ, మిత్రసేనలు క్రమేపీ పట్టణంపైకి పురోగమిస్తున్నవనీ, శత్రురక్షణశ్రేణులను ఒకటితర్వాత మరొకటి క్రమంగా ఛేదిస్తున్నవనీ 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. పట్టణంపై ఇప్పుడు అర్ధచంద్రాకారంలో ముట్టడి సాగుతున్నది, నగరానికీ, ఈ రంగానికీ మధ్య దూరం రెండుమైళ్లుమాత్రమట.

అమెరికన్ సేనలు ప్రస్తుతం (24-వ తేదీ మధ్యాహ్నానికి, చెర్బోర్గ్‌పట్టణానికి 2000 గజాలదూరంలో మాత్రమే వున్నవని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రతినిధి లారెన్సెస్టార్ ప్రకటిస్తున్నాడు. చెర్బోర్గు పరిసరాలలోని ఆక్టివిల్లీ అనేపట్టణం 24 వ తేదీ ఉదయం అమెరికన్ సేనల వశమైనదని కూడా ఇతడు తెలియజేస్తున్నాడు.

మధ్యరంగంలో పురోగమిస్తున్న అమెరికన్ సైనికులు చెర్బోర్గునగరానికి దరిదాపులలోని కొండలను ఆక్రమించుచున్నారనీ, ఈకొండలపైనుంచి చూస్తే నగరం కనిపిస్తుందనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ప్రకటన. నగరానికి, అమెరికన్ సేనలకు మధ్య కొన్ని జర్మన్ రక్షణస్థానాలు మాత్రమే వున్నవి. పార్శ్వభాగాలనుంచి పురోగమిస్తున్న మిత్రసేనలు నగరాన్ని చాలా సమీపించినవనీ, అక్కడనుంచి రాయిరువ్వితే నగరంలో పడుతుందనీ తెలుస్తున్నది.

నగరం జ్వాలామయం

నగరంలో భయంకరమైన అగ్నిజ్వాలలు లేస్తున్నవి. భూమ్యాకాశ సముద్రమార్గాలపైగా విజృంభిస్తున్న మిత్రసేనలకు నగరం వశపడడం తథ్యమే. దాని పతనానికి ఇక ఎంతోకాలం పట్టదు. చెర్బోర్గు రేవులోవున్న ఫిరంగులనుకూడా జర్మనులు అమెరికను సేనలపై ప్రయోగిస్తున్నారు.

పలాయన యత్నం:

ఏడు చిన్న వ్యాపారనౌకలు నిన్న అర్ధరాత్రి చెర్బోర్గునుంచి పారిపోతూవుండగా బ్రిటిషు తేలిక నౌకలు అటకాయించినవని మిత్రకార్యాలయ ప్రకటన ఈజర్మను నౌకలలో రెండు నాశనం చేయబడినవనీ, మూడు ముంచబడినవనీ తెలుస్తున్నది. మిగిలినవి ఆల్డ్రీన్ రేవులో ఆశ్రయం పొందినవి. ఇప్పటికే ప్రారంభమై వుండకపోయినట్లయితే, చెర్బోర్గు పట్టణంలో త్వరలోనే బాహాబాహి యుద్ధం ప్రారంభం కావచ్చునని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. బాహాబాహి యుద్ధాన్ని జర్మనులు కేవలం నగర పతనాన్ని ఆలస్యం చేయడానికిమాత్రమే జరపవచ్చు. మిత్రసేనలు ఇప్పటికి ఒకచోటు నుంచి మైలున్నర

2-వ పేజీ చూడుడు

గాంధి : డీవెలరా

ఒక ఆంగ్లపత్రిక వ్యాఖ్య

లండన్, జూన్ 24:

ఇండియాపక్షాన కాంగ్రెస్ పక్షగలదా అన్న విషయంపై (గాంధి-డీవెలరా లేఖల సందర్భమై) 'డెయిలీ న్యూస్' ఇలా వ్యాఖ్యానించింది:

"బ్రిటన్‌లో ప్రభుత్వంతర్వాత ప్రభుత్వం ఐరిష్ ప్రజల ప్రతినిధిగా డీవెలరాను గుర్తించడానికి నిరాకరించింది. దాని ఫలితంగా అన్నిరాజ్యాధిపతులకంటె ఎక్కువకాలం డీవెలరా ఐర్లండులో అధికారం గలిగివుంటున్నాడు."

గాంధి-వేవెల్‌గారలు సహకారం అనే పదానికి వేర్వేరు అర్థాలు చెబుకున్నారనీ, వారిరువురి లేఖలవల్ల సమస్యా పరిష్కారానికి సౌలభ్యం ఏమీ ఏర్పడలేదనీ ఆ పత్రిక సూచించింది. జపానుపట్ల కాంగ్రెసుకు సానుభూతిలేదని కూడా ఆ పత్రిక తెలియజేసింది.

ఇంఫాల్‌కు గండం గడవలేదు

సింహళం, జూన్ 25:—మణిపూరురోడ్డు మోక్షంవచ్చినా, సప్లయిలు వెళ్ళడానికి వాలా తదంగం జరగవలసివుండటం, ఇంఫాల్‌పు దుర్భుతప్పకపోవడం, మోగాంగ్ పొలిమేరలో ఘోరయుద్ధం జరుగుతూండటం: ఇవీ ఇవాళ బర్మాయుద్ధ విశేషాలు.

ముప్పుతప్పలేదు

ఇంఫాల్-చుట్టూశత్రువువేసిన చక్రబంధాన్ని 22వ తేదీ 12-45గం॥ లకు కొహిమా వదిలిఅయిననేనపోయి109వమైలురాయిదగ్గర ఛేదించేసింది. అటు ఇంఫాల్‌నుంచి వస్తూన్న సేనాని, ఇటు కొహిమానుంచి కొట్టుకుపోతూన్న సేనాని కరస్పర్శ గావించుకున్నారు. ఈవుచ్చుబిగినీ యీమాస్థిల్లయింది. ఈమూడ్లెల్లనుంచీ అన్నవస్త్రాలు, ఆకాశంమీంచి దింపుకోవటమే గాని వేరే గతిలేకపోయింది. 45,000 గాలన్లు వాడుకునే పెట్రోలు 10, 15 వేలకు తగ్గించుకున్నాం. ఇప్పుడు రోడ్డంటే తెరవబడింది కాని సప్లయిలు రాకడానికి ఇంకా ఎంతో తదంగం జరగవలసివుంది. మణిపూర్ రోడ్డుకు మోక్షం వచ్చినా ఇంఫాల్‌కు ఇంకా గండం తప్పలేదు. 20 మైళ్లలో టిడ్డింరస్తాన నితూకాంగ్ దగ్గరా టామూరస్తాన పాలెల్ దక్షిణాన, ఈశాన్యాన ఉఖ్రుల్‌రస్తాన 18 మైళ్లదూరాన నాజీసేనలు సంచరిస్తూనే వున్నయి. ఎప్పుడైనా దెబ్బపడితే ఇదిగో ఈఉఖ్రుల్‌రస్తా మీంచేపడాలి; అని 1 వ సేన పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

అయిస్కాంతపు గనులు

బిషణ్‌పూర్ రంగాన టాంకులుపోయే మార్గంలో శత్రువు అయిస్కాంతపు మందుగనులు నాటుతున్నాడు. మాట్లాడ్ పేరు గల గుండ్లను గుప్పిస్తున్నాడు. కొహిమా - ఇంఫాల్ రస్తా పశ్చిమాన శత్రు సంహారం సాగుతోంది. కొహిమా - ఇంఫాల్ యుద్ధంలో 100 కి 47 వంతులు బ్రిటిషుసేనలు, 86 వంతులు భారతీయులు, 16వంతులు గుర్ఖాలు, 1 వంతు బర్మావాళ్లు పాల్గొంటున్నారు అని అ. ప్రె. యుద్ధ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది: మణిపూర్ రస్తాన మన పురోగమనంచూసి శత్రువు విస్తుపోకూడు మనకేమీ నష్టంకలగలేదు నష్టమంతా వాడిదే పదిఫిరంగులు, చాలా జంతువులు, ఆయుధసామగ్రి దొరికింది. ఉఖ్రుల్‌రస్తాన 18 మైళ్లలో శత్రుసేనలు తారసిల్లినయి. మోగాంగ్ పొలిమేరల్లో భీషణ యుద్ధం జరుగుతోంది. సాంచింగ్‌ను చిండిట్లు పట్టుకొన్నారు. మిట్కినాలో 300 గజాలు మిత్రసేనలు ముందుకు పోయినయి.

చైనా: జపాన్: పసిఫిక్ రంగం

చైనా అధికారిప్రకటన

చుంకింగ్, జూన్ 24: పసిఫిక్‌లో అమెరికను బలస్థితిగతులను ఒక చైనా మిలిటరీ అధికారి ఈవిధంగా వర్ణిస్తున్నాడు: "పసిఫిక్‌లో ఇటీవల అమెరికను బలములు చర్యలు జపాను యుద్ధయత్నాన్ని తారుమారు చేసినవి చైనా యుద్ధంపై కూడా దానిప్రభావం అధికంగా వుంటుంది. ఆరునాలు కాలంలో పసిఫిక్‌లో ఆంగ్లేయులు అమెరికనులు విజృంభిస్తారని జపానువారనుకున్నారు అందువల్లనే వారు ఫిలిపైన్స్, బర్మాలలో కొన్ని సేనలను కేంద్రీకరించి, చైనాలో వచ్చిపడినారు. ఆంగ్ల-అమెరికను బల విజృంభణను పూర్తిగా ఎదుర్కొనే ముందుగా చైనాలో పని పూర్తిగావించుకోవలెనని జపానువారి సంకల్పం."

బరిస్సా మంత్రివర్గం ఏర్పాటులు

తక్కిన మంత్రులు గవర్నరుని చూచుట

పూరి, జూన్ 24: పండిత గోదావరీశ మిశ్రా, (ఆర్థిక మంత్రి) ఎ. యస్. ఖాన్ (రెవెన్యూ మంత్రి) కలిసి నేడు సాయంకాలం గవర్నరుగారిని చూచారి. ప్రధాని పర్లాకిమిడి మహారాజాగారు రాజీనామా నిచ్చినాక గవర్నరుని వీరు చూచుట కిదే ప్రథమం. వీరింకా రాజీనామానీయలేదు.

పంజాబులో ప్రధానమంత్రిపదవి ఖాళీ వచ్చినపుడు మల్లికు ఖిజరుహాయతుఖాన్‌గారు సర్ సికిందరుహాయతుఖాన్‌గారి స్థానంలో ప్రధానిగ నియమింపబడినేగాని మంత్రులందరు రాజీనామా నీయలేదు.

పూరి, జూన్ 25: పర్లాకిమిడి మహారాజుగారు నేడు గవర్నరుని చూచుటకు యీవూరు వచ్చిరి. గవర్నరు 28 తేదీన కటకం పోవును.

నరసన్నపేటలో అపారపరిస్థితి

నరసన్నపేట, జూన్ 24: ఈ పూరిలో జనం మొన్న (22 వ తేదీన) పెద్దసభజేసి ఒకప్రజాక్షేమసంఘాన్ని ఎన్నుకొన్నారు. ఈచర్యకు కారణం ఆపరిస్థితి వల్ల కలిగిన ఆందోళనే ఈనెల మొదటిపక్షం రోజులు బియ్యంసప్లయి ఆగిపోయిందున జరం పులవలు, మిసురులు తినడం సాగించారు. దానివల్ల వ్యాధులు ముదిరినవి. అధికార్లు తక్షణచర్యగైకొనకపోతే ప్రజల ఆరోగ్యం అమితంగా దెబ్బతినేమాట వాస్తవం.

మొన్నటిసభ శ్రీ బి. నాగేశ్వరశాస్త్రి (అడ్వకేట్)గారి అధ్యక్షతన జరిగింది. చెల్లా బసరాజు, పి. స్వామిబాబు, కె. బసవరాజు, బి. అప్పారావుగారలు సభలో ఉపన్యసించారు. బియ్యంసప్లయి తక్కువనీ, బ్లాక్‌మార్కెట్ అమలులో వున్నదనీ, మరిషికి పావుసేరు చాలదుగనక అర్ధసేరుబియ్యం రేషన్‌కోటాగా ఇప్పించాలనీ అధికార్లనకోరుతూ సభలో తీర్మానించబడింది.

ప్రజలందరికీ చాలినంత బియ్యం, రాగిసప్లయికావలెననీ, పొలం, ధాన్యంలేని వాళ్లకు మాత్రమే బియ్యం సప్లయి చేయదనని సబ్‌కలెక్టర్ చేసిన ఉత్తరువు అసంతృప్తికరంగా వున్నదనీ, స్థానిక వస్త్ర మరలకే ధాన్యం సప్లయిజేస్తే, తవుడు పశువులకి మిసులుతుందనీకూడా సభలో తీర్మానంచేశారు.

సభవారెన్నుకున్న ప్రజాక్షేమ సంఘానికి ఎ. వి. యస్. శర్మగారు అధ్యక్షులు, కె. బసవరాజుగారు కార్యదర్శి. స్వ. బి.

బెంగాలు అసెంబ్లీ

కలకత్తా జూన్ 25: బెంగాలు అసెంబ్లీలో ప్రతిపక్షపక్షము లన్నింటి కేంద్ర సంఘమొకటి నిన్నరాత్రి ఫజలు హకుగారి యింట జరిగిన సభలో యేర్పాటు చేయబడింది. కార్యక్రమంకూడ నిర్ణయించబడెను.

లిటిల్‌టన్ పదవి తొలగింపు

అమెరికనులకోర్కె

లండను, జూన్ 23: మంత్రి ఆలివర్ లిటిల్‌టన్ అమెరికానుగురించి మొదట చేసిన అధిక్షేపణను సవరించుకుంటూ చేసిన ప్రసంగం అమెరికాలో ఎవరికీ సంతృప్తికరంగాలేదు. అమెరికా పత్రికలు ఇంకా ఆ సంగతినే పెద్ద విషయంగా పేర్కొంటూ ఆందోళన చేస్తున్నవి. లిటిల్‌టన్‌గారిని మంత్రిపదవినుండి తొలగిస్తేగాని, వారి ఆత్మలు సంతృప్తి పడవని అంటున్నారు.

ఇటలీలో మిత్రపురోగమనం

బలీయమగు శత్రు నిరోధం

లండను, జూన్ 24: ఇటలీ యుద్ధస్థితిలో మార్పేమీ లేదు ట్రాసిమీనో తటాకానికి తూర్పుపడమర ప్రాంతాలలో శత్రువు ఏర్పరుచుకొన్న బలమైన స్థావరాలను మిత్రబల నిరోధ మొనసగుచున్నాడు.

కోస్తారంగంలో పంచమనేనా వాహినులు నెం. 1, నెం. 78 రస్తాలు మీదుగా చాలాదూరం పురోగమించి ప్రస్తుతం ఫ్లోరెన్సా పట్టణం వరిచేరి యున్నవి.

అష్టమసేన పెసరియాకు ఉత్తరాన 3 మైళ్లలో గల మాంటెగియోగాన, పశ్చిమాన 5 మైళ్లలోనున్న కార్సియానో గ్రామాన్ని ఆక్రమించెను. రాయిటరు.

జపాను నౌకాదళం ఇంకా మొక్కపోలేదు

న్యూయార్కు, జూన్ 24: పెసిఫిక్‌లో యిటీవల జపాను నౌకాబలాలకు అమెరికా నౌకాదళానికి జరిగినయుద్ధంగూర్చి పరస్పర విరుద్ధవార్తలు అందుటవల్ల ఫలితముల నిజానిజములను అమెరికనులు తెలుసుకోలేకున్నారు. మొదటివార్తలు సూచించిన రీతిని యీ నౌకాయుద్ధ ఫలితం అంతగా జయప్రదముగా నున్నట్లు దోచదని అమెరికా నౌకా కార్యదర్శి జేమ్సు ఫారెస్టాల్‌గారు ఒక ప్రకటన గావించారు కాని జపాను నౌకాదళమును అమెరికా నౌకాబలాలు పూర్తిగా ధ్వంసంచేశాయని వేరే వార్తలు తెలియజేస్తున్నయి.

న్యూయార్కు సన్ అను పత్రిక సంపాదకీయంలో అభిప్రాయం తెలుపుతూ జపాను నౌకాదళం యీ యుద్ధంలో కొంతవరకు దెబ్బతిన్నప్పటికీ యింకా బలీయముగానే యున్నదని వ్రాసెను.

ఉభయుల నష్టాల విషయమై అధికార ప్రకటన

పెరల్ హార్బర్, జూన్ 24: అమెరికా నౌకాదళం ప్రధాన కార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది:-మారియానా దీవుల వద్ద జరిగిన నౌకాయుద్ధంలో జపానుకు అమెరికాకు యీ క్రింది నష్టాలు చేకూరెను.

జపానువారివి 44 నావలు మునిగిపోయెను. మరి రెండు బహుశా మునిగియుండును. 47 నావలు దెబ్బతిన్నాయి 633 శత్రువిమానాలు నష్టమైనవి. అమెరికనులకు 4 నావలు చెడినయి. 98 విమానాలు నష్టమైనవి. 25 వైమానికులు తప్పిపోయారు.

బానిన్ దీవివద్ద శత్రునౌకలపై దెబ్బ

విమానవాహక నౌకలలోని అమెరికను విమానాలు బానిన్ దీవివద్దగల కాజాన్ టినియాన్ రోటా, టేగాన్ దీవులపై దెబ్బతీసి 5 శత్రునౌకలను, 72 విమానాలను నష్టపరిచినయి. అమెరికన్లు అయిదు విమానాలను మాత్రమే నష్టపడికి. (రాయిటరు)

బెజవాడ డి॥ ము॥ కోర్టు

West Godavari District Court file
O.S. 37/1934 E.P. 345/43

వాది:—కొడిమెల కొండయ్యగారు.

ప్రతివాది:—శ్రీరాజా విజయ అప్పారావు, సవాయి అశ్వారావు బహద్దరు జమీందారుగారు వగయిరా.

ఈ నెంబరు 1-వ ప్రతివాదిగారి

తాలూకు యీ డిక్రీబాకీకింద జప్తు అయిన యీదిగువ షెడ్యూలు దాఖలాఆస్తి సదరు కోర్టువారివల్ల బహిరంగముగా ది 3-7-44 న వేలంవేయబడును గాన కొనదలచినవారు వచ్చి పాట పాడుకోవలెను.

షెడ్యూలు

కృష్ణా డి॥ నూజివీడు సబురిజిష్టరి యిలాకా రావిచర్ల సర్వమెఖ్ఖ్యగ్రామంకుహద్దులు.

తూర్పు—యీకాన్యమూల జంగాలయేనె క్రింద సైదాంయిలాకా బూరవంజ, పట్టి గుడిపాడు రావిచర్ల హద్దులు కలసిన కూడలి స్థలమందు, హద్దోసర్కారువారు వేయించిన సూర్యనంద్రులు దుర్తులు కల్గినటువంటిన్ని శిలాశాసనమువద్దనుంచి రావిచర్ల పట్టిగుడి పాటికిహద్దు మద్రాసుసర్వేవారు వేలబండీల మీదనున్నూ పాతుదురాళ్లమీద వేయించిన బవుండరీలయన్ సర్తులు వెంబడి తెదురు అనే విగాదుగా పట్టిగుడిపాడు, రావిచర్ల యీదుల నూడెం తాడేపల్లి శివారుకిచ్చినగూడెం కలసిన కూడలి స్థలమందు సర్వేవారు వేలబండీలమీద వేయించిన క్వాడ్రజంక్షన్ వరకు.

దక్షిణం—అక్కడనుంచి తాడేపల్లి శివారు కిచ్చినగూడెం తాడేపల్లి రావిచర్లకు లోయ గట్టు టాపుమీదుగా సర్వేవారు వేయించిన శాసనములుమీదుగా అగట్టు చివరకున్నూ అక్కడనుంచి అయ్యవారి చెరువుముందర కన్నంసాహెబుచేను ఆస్నేయమూలనున్నూ చాలురాయివరకు అక్కడనుంచి అయ్యవారి చెరువు లోతట్టు రావిచర్ల భూములకు దక్షిణంగానున్న సర్వేవారు వేయించిన చాలు శాసనములున్నూ ఆస్ కెట్టు రాళ్లుమీదుగా కాకితాలన్ను గట్టుకుర్వలోనున్నూ చాలు రాయివరకు అక్కడనుంచి గుమ్మడుగట్టు టాపుమీద నేలబండీలమీద సర్వేవారు వేయించిన సర్తులుమీదుగా గుమ్మడుగట్టు క్రింద వడ్లమాను తాడేపల్లి రావిచర్ల కూడలి గానున్నూ డ్రైజన్ కన్ రాతివరకు అక్కడనుంచి ఆ 1890 వ సంవత్సరంలో సర్వేవారు వేయించిన చాలుశాసనంవరకు.

పడమర—అక్కడనుంచి యీదరకు రావిచర్లకు చిలంగట్టు నేలబండీలమీద సర్వేవారు వేయించిన చాలుశాసనంమీదుగా వేముగట్టు దక్షిణపు ప్రక్కను యెర్రబొక్కలుమీద సర్వేవారు వేయించిన చాలుశాసనంవరకు అక్కడనుంచి వేముగట్టుటాపుమీద తూర్పు అంచుమీదుగా నేలమీద సర్వేవారు వేయించిన సర్తులుమీదుగా శీతారాంపురం వెళ్లే మార్గములో యున్న రాతివరకున్నూ అక్కడనుంచి చినవీరమల్లుగట్టుమీద సర్వేవారు నేలబండీలమీద వేయించిన సర్తులు మీదుగా చినవీరమల్లుగట్టు పెదవీరమల్లుగట్టు కలసిన లొద్దులో యీదర రావిచర్ల బత్తులు వారిగూడెంగ్రామంకు కూడలిగా యున్న డ్రైజన్ కన్ శిలాశాసనంవరకు.

ఉత్తరం—అక్కడనుంచి పెదవీరమల్లు గట్టు దక్షిణపుసులోపున నేలబండీలమీద సర్వేవారు వేయించిన సర్తులుమీదుగా నున్నూ బోగందానిగట్టుకు వుత్తరముననున్న నేలపోలంమీద వేయించిన చాలు రాళ్లు మీదుగా నల్లగట్టు పడమరనువున్న బత్తుల వారిగూడెం యనమదల రావిచర్ల బూరవంచకు కూడలిగా వున్న క్వాడ్రజంక్షన్ వరకున్నూ అక్కడనుంచి నల్లగట్టుటాపు మీద నేలబండీలమీద వేయించిన సర్తులు మీదుగా యెర్రబొక్కలుమీద సర్వేవారు వేయించిన పెద్ద చాలురాయివరకున్నూ అక్కడనుంచి సంగనాయకులుతుంటుముందర వెలకమీదయున్న చాలురాయివరకున్నూ అక్కడనుంచి బూరవంచపాతదారివద్దన వున్న రాతివరకున్నూ అక్కడనుంచి దారి వడువగా కోమటివాడిపల్లంలో వున్న రాతి వరకున్ను అక్కడనుంచి ఈశాన్యముగా నేల బండీలమీదనున్నూ సర్వేవారు వేయించిన చాలుశాస్త్రులనూనుకులు జంబడి జంగాలయేనె క్రింద బూరవంచ పట్టిగుడిపాడు రావిచర్ల కూడలిగా వున్న డ్రైజన్ కన్ వరకున్నూ.

లగా నాల్గుహద్దులమధ్య యున్న సదరు రావిచర్ల సర్వమెఖ్ఖ్యగ్రామంయందలి యేగియా య. 3805-45 సెంట్లు పెరకపల్లం భూములన్నూ, అవిభిధూమ్ని, రాతి క్వారీలు, పంచదెర్వులు, స్వంతకమతం భూములు, భూంబోకలుదారులు యిందు లోని నానావిధఫలవృక్షములున్నూ, బంజరు భూములు, సానుబంధర్లు, జరీబులు, తోటలు సదరుగ్రామమందు 1 వ ప్రతివాదికి గల సమస్తహక్కులున్నూ, భగ్న చెర్వులు, బావులు వగైరాలున్న సదరుగ్రామమందు 1 ప్రతివాదికిగల మేలువరం అండీ కుడి వరం హక్కులన్నూ సదరుగ్రామంమీద ప్రతి సంవత్సరం 1 ప్రతివాదిగారికి వచ్చే అయిజే-తోడుగా సదరుగ్రామం.

సదరు జప్తు తి 13-10-1924 వ శ్రీరాజా కందిమల్లె వంకబ్రాహ్మణరసింహారావు bill jill గారికిగాను దివానిగా శ్రీ దివాన్ బహద్దరు మోతే సంకరరాజు జమీందారుగారి పేర రు. 1,12000-0-0 లకు వ్రాయించియిచ్చిన తనఖా యిప్పటికి షుమారు ఆరులక్షలకు లోబడి కిమ్మతు రు. 2000-0-0 లు.

సుంకర వెంకటకృష్ణయ్యచౌదరి,
బి. ఎ. బి. యల్. దాదికరపు స్థీదరు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

ఈ దిగువ రిజల్టరు నెంబర్లు గల విద్యార్థులు కృతార్థులైనారని ఆంధ్రవిశ్వవిద్యాలయాధికారులు తెల్పుచున్నారు.

విద్యాప్రవీణ

సాహిత్య: 1 5 6 7 9 11 14 15 16 17 18 20 21 22.24 28 29 38 49 50 52 53 59 60 62 63 64 65 69 70 71 73 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 93 95 97 98 99 100 101.

వ్యాకరణ: 21 83 85 86 89.

మీ మాంస: 84.

న్యాయ: 84.

వేదాంత: 84.

ఆయుర్వేద: 33 102.

భాషాప్రవీణ

తెలుగు: 1 2 4 5 6 7 8 10 14 15 16 17 18 21 22 23 24 26 27 28 29 30 38 48 49 52 54 56 60 61 64 65 66 67 71 73 74 78 81 85 92 93 95 96 97 98 99 100 101 102.

హిందీ: 25.

లేడీ హూపర్ కళాశాల

ప్రిన్సిపాల్ నియామకం

గుంటూరు, జూన్ 23: నిన్న సాయంకాలము లేడీ హూపర్ గవర్నింగ్ బాడీ(పరిపాలకసంఘము) సమావేశమై లేడీ హూపర్ స్త్రీలకళాశాల ఉద్యోగమల నియామకము చేశారు. విశేషరులను సభకు రానివ్వలేదు. ఈపరిపాలకసంఘపుసభ్యుడు శ్రీ కల్లాకలెక్టరుగారుకూడా హాజరయ్యారు.

ప్రిన్సిపాలుగా ఆంధ్ర యువతీమణి (శ్రీమతి పట్టాభిసీతమ్మగారు) నియమింపబడ్డారని తెలియుచున్నది.

గుంటూరు మండలాల ఆహారకమిటీ

గుంటూరు, జూన్ 24: గుంటూరుమండలంలో గల పురప్రముఖులు అనేకులు అరండల్ పేటలో అడ్వకేట్ పి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశమై ఆహారకమిటీని ఎన్నుకున్నారు. దానిఅధ్యక్షుడు శ్రీ గోపాలరావు, ఉపాధ్యక్షుడు యం. వీరారెడ్డి, కార్యదర్శులు జి. నరహరి, యం. ఎ సలాంగారలు. ధాన్యాలకిళరను సరసంగా నిర్ణయించినందుకు, నెన్నస్టాపు మ రేమనింగ్ కొంజాకై నేరపిస్తున్నందుకు కలెక్టరును అభినందించింది. సరిపాటలవారి రేమన్ కోటా 2 యూనిట్లకంటి 3 యూనిట్లవరకు హెచ్చింపవలెనని, గ్రామాలలో సహకారసంఘాలు స్థాపించవలెనని, లేక పంచాయతీబోర్డులకు అందుకై అనుమతి ఇప్పించాలని, రేమన్ డిపోలలో మేలురకం బియ్యం సప్లయి చేయించవలసిందనీకూడా కమిటీ తీర్మానించింది.

(స్వ. వి)

విశాఖజిల్లాలో ఆహార ధాన్యముల కొరత

కలెక్టరువద్దకు రాయబారం

పంపు నిర్ణయము

రాజాం, జూను 23: "ఆహార ధాన్యములు, ముఖ్యముగా బియ్యము చాల కొరగా నుండుటవల్లను, ధరలు విపరీతముగా పెరిగిపోవుటవల్లను, విశాఖపట్నం జిల్లాలో మహా విషమపరిస్థితి నేర్పడినది. ఈ గుర్తింపు తొలగింప పాటనే చర్య గైకొనుటకుగాను స్థానికపంచాయితీబోర్డు అధ్యక్షుడను శ్రీ చిలికాని వేణుగోపాలరావుగారి నాయకత్వమున 12 మందితో కూడిన రాయబారవర్గము విశాఖపట్నం జిల్లా కలెక్టరును చూడవలెను అను తీర్మానము నేడు యిచ్చట సమావేశమైన మహాసభలో నామోదించబడెను. తదనంతరము సమావేశమునకుసమయము నిర్ణయింపకలసినదని కలెక్టరుగారు తమ రాయబార పంపబడెను. రాయబారవర్గమువారు కేవలవిశాఖపట్నమునకేగుచున్నారని తెలియుచున్నది.

బాలిక బాలుడుగా మారుట

మదరాసుఆస్పత్రిలో వింత

మదరాసు, జూన్ 24: అమ్మాయిగా పుట్టి 9 సంవత్సరాలు పెరిగిన పిల్ల మగపిల్లవాడుగా మారిపోయినట్లు తండ్రి తెలిపి మదరాసులో నొక ప్రధానఆస్పత్రియందు చికిత్సచేయించెను. ఇది సామాన్యమే సమీపయ, "దానిని పెంచిన తండ్రి వైద్యశాస్త్రంలో అంటూరనియం, [illegible] ముందు పూర్తిగ మగవాడుగా లక్షణ పెరుగునని వైద్యులుపలుకుచు తెలిపెను ఇట్టి కేసులు జనసామాన్యానికి తెలియరావుగాని, సామాన్యమేనని, మగాడు మారుట క్రింద ఒకకేసు పట్టినదియు, బొమ్మిండ్లకింద 14 సం॥ అరవ బాలుడు బాలికగా యానుండి వచ్చినవాడు, తాను స్త్రీగా మారిపోతున్నట్లు జబ్బుమరిగి తను అప్పటికి బాగా, నిజం తెలుసుకొని, స్త్రీరూపం త్వరగా పూర్తి గ వచ్చేటట్లు చికిత్సచేసి పంపితిమనియు, ఆ వైద్యుడు తెలిపెను.

టాటెన్ హామ్ కరపత్ర ఖండన

(1-వ పేజీ తరువాయి)

అదిలోనే అబద్ధంతో ఈ ప్రచురణ ఆరంభమైంది. కాంగ్రెసు గావించిన "ప్రజోద్యమ ఆరంభ" తీర్మానంవల్ల అల్లరులు జరగలేదు ప్రభుత్వంవారు గావించిన అరెస్టులవల్లనే జరిగినయి. దేశమంతటా నిప్పులవిడిగా కనిపించిన కాంగ్రెసు నాయకత్వాన్ని ప్రభుత్వంవారు పట్టుకొనిపోయి నిర్బంధించారు. నేను నేరంచేశానేందుకు ఋజువుచూపింపవలసిందని 1943 ఫిబ్రవరి 7 వ తేదీన జైలాయికి వ్రాశాను. ఇప్పుడు మనిస్తున్న సాక్ష్యం నాకు అప్పుడే చూపించివుంటే బాగుండేది. అట్లాయితే నేనేచెప్పేదేమిటో గూడా తెలుసుకొనేందుకు అవకాశం వుండివుండేది. అదంతా సంభవించియుంటే నా ప్రాయోపవేశం కొంతకాలం వాయిదా పడివుండేది కాంగ్రెసు నాయకులతో కలిగివుంటే అల్లరులు నేను ప్రాయోపవేశం ప్రారంభించవలసియుండెడిది కాదేమో!

"ఈసమీక్షలో గ్రహించిన అంశాలన్నీ-నాలాగభాగం ఇదివరకే ప్రజలకు తెలిసివుండాలి."అని "తొలిమాట"లో ప్రస్తావించబడి వుంది. ప్రజలకు తెలిసిన హంశాలే అయినపుడు నా ప్రాయోపవేశంలోనే అంత తొట్రుపాటుగా ప్రచురించవలసిన అవసరం కనిపించలేదు అప్పుడే ప్రచురించకపోతే ప్రజలకు మించిపోయింది లేదు.

నేను చచ్చిపోతా ననుకున్నారు

వారు చెప్పిన వాదపు పోకడ, వైఖరి చూస్తే నేను చచ్చిపోతానని అనుకొని దాన్ని ప్రచురించారు. వైద్యులుగూడా ఆ మాట భాయ మేనని అని వుంటారు. అదివరకు నేను ప్రాయోపవేశం చేసి నప్పుడూ అల్లాగే అనుకున్నారు. పోనీ నా అభిప్రాయం పూర్తిగా తప్పే అయి వుంటుం దనుకుంటాను. ఆ సమయంలో దాన్ని ప్రచురించటానికి తగిన కారణం వుంటే అనుకుందాం. ఇంతాచేస్తే అది కాంగ్రెసుపైనా, నాపైనా ఖండనా,దూషణనే నిల్లాంటి నిర్ణయానికి వచ్చినందుకు, కాగితంమీద పెట్టినందుకు తుంతల్యుడను. తానను కుంటాను. కాని ఇదే గనుక నిజమైతే ప్రభుత్వానికి ఎంత అప్రతిష్ఠ, ఎంత అప్రతిష్ఠ! దాన్నే పట్టుకుని పల్లార్చెను. వాళ్లుచేసినపనులు ఫలానివిధంగా వున్నాయని చెప్పటానికి ఆనిర్ణయం అడ్డురాకుండా వుండడానికి, వాళ్లకు ధర్మముగా వుండటానికి మరచిపోతాను.

నేరారోపకుడూ - తీర్పరీ ఒకడే

ఇక 'ఖండన' కథ ఎత్తుకుందాం. అదంతా పబ్లిక్ ప్రాసిక్యూటరు తనకేసును కోర్టువారికి వివరించినట్లుంది. ఈసందర్భంలో మటుకు ప్రాసిక్యూటరే పోలీసువాడు. జెయిల్లోకి తోసేవాడుగూడా వాడే. ముందు తాను తలచుకొన్నవాణ్ణి అరెస్టు చేస్తాడు. నోరెత్తకుండా కొట్లో పడేసి కట్టేస్తాడు. ఇక నాప్రతాపం చూడమని వాళ్లచాటున తనకేసును నడిపిస్తాడు.

ఆఖండన అంతా క్షుణ్ణంగా చదివాను. నాసహచరులు తెచ్చుకున్న 'హరిజన్' పత్రికలు గూడా మళ్లీ మళ్లీ చూశాను. ఎన్నిసార్లు చూసినా ఆఖండనలోచేసిన నిర్ణయాలు, పల్లడించిన అభిప్రాయాలు ఏమాత్రం సత్యమైనవి కావనే నిర్ణయానికి వచ్చాను. ఆఖండన అంతా ఇల్లాంటి తప్పుడు నిర్ణయాలతో నా అభిప్రాయాలతోనూ నిండివుంది. పోనీ గ్రంథకర్త కష్టపడి వ్రాశాడుగదా అని ఎంత చూద్దామనుకున్నా ఎంతమాత్రం అభిప్రాయాలకు ఆధారం కనిపించలేదు.

మొదటే అబద్ధమా?

'ఖండన' మొదటే తప్పుడువ్యాఖ్యతో ఆరంభమైంది. "భారతరక్షణకోసంపరాయి సేనలు తేవటం" నేను ఖండించానని వీరు ఈఆరోపణచేసిన హరిజన్ నేను పదేపదే చూశాను. భారతదేశాన్ని పరాయిసేనలు వచ్చి రక్షింపగలవంటే నేను నమ్మనే నంటిని. అదే గనుక భారతరక్షణ అయితే, తన్నిచ్చిన భారతసేనలను బయటికి పంపేసి, పరాయిసేనలను ఇక్కడికి రప్పించటం ఎందుకూ. భారతదేశ స్వేచ్ఛకోసం జన్మించి, అందుకే నిలచి వున్న కాంగ్రెసును అణగదొక్కే అవసరం ఎందుకుకల్గుతుంది?

ఇది ఇండియారక్షణ!

ఏప్రిల్ 19వ తేదీనాటికి మొదట నేను కాగితంమీద వ్రాశాను. భారతదేశం రక్షింపబడటంలేదనే అభిప్రాయం అప్పటికన్న ఇప్పుడు మరింత స్పష్టంగా నాపతోస్థిరపడింది ఇప్పుడు వున్నట్లు పరిస్థితులన్నవదిలేస్తే యుద్ధం అయిపోయేవరకి ఇప్పటికన్న భారతదేశం బాగా క్షీణగతికి వస్తుంది స్వాతంత్ర్యం అనేమాటనే మరచిపోయినా పోతుంది.

సహించలేను

గ్రంథకర్త ప్రస్తావించిన వ్యాసభాగాన్ని ఇక్కడ వుట్టంకిస్తాను. "ఈ విషయం నేను సహించి వూరకుండలేనని చెప్పేస్తున్నాను. ఇన్నిమోట్లు భారతీయులుండగా కావలసినంతమంది సైన్యాన్ని తయారుచెయ్యటానికి వీలే లేకపోయిందా? ప్రపంచంలో ఇంకెక్కడ సైన్యాలు లేవు? పిల్లలవిధంగా తీసివేయగలరు? అల్లాంటిస్థితిలో పరాయిసైన్యాన్ని తెచ్చి మన సొత్తిన ఎందుకు ఎక్కించాలి? అమెరికా సహాయం అంటే మాకు అర్థం కాకపోలేదు. ఈ బ్రిటిషు దాస్యానికి తోడు, అమెరికా దాస్యంగూడానా అనకపోయినా-అమెరికన్ జోక్యంగూడా వచ్చిందన్నమాటే. మిత్రవిజయం వస్తుందనే ఆశతో ఇంత అంతులేని వెల ఇస్తాటమా? భారతరక్షణ అనే ఈ నామ మాత్ర రక్షణకు ఈ సన్నాహమంతా చేస్తే భారత స్వాతంత్ర్యం కులుకుతూ వస్తుందంటే నేను నమ్మలేను. ఇదంతా స్పష్టంగా బ్రిటిషు సామ్రాజ్యరక్షణకే. ఇది తేలిగ్గా తెలుస్తోంది. కాదని పూర్వపక్షం ఎంతజేసినా అదిమాత్రం నిజం."

ఇండులో మర్మం ఏంవుంది

రెండవపేరా ఇల్లా ఆరంభమైంది. "ఇండియానుంచి బ్రిటిషువాళ్లు వెళ్లిపోవాలని గాంధిగారు మొదట వెబుతూన్నపుడూ, ఆగస్టులో అ. భా. కాంగ్రెసుసంఘం సమావేశమైనపుడూ, కాంగ్రెసు కార్యవర్గసంఘం వారూ, కాంగ్రెసు నాయకులూ బ్రిటిషువారికొడిని తోసివెయ్యటానికి బుద్ధిపూర్వకంగా పెద్ద ప్రజోద్యమానికి సన్నాహం చేస్తున్నారు అని తేడుతుంది."

తెట్టనం ఎందుకూ, కాంగ్రెసు వుద్యమంలో రహస్యంలేదు. అదిఎప్పుడూ దాని ప్యూహాలన్నీ బయటికిచెప్పే చేస్తూవుంటుంది. కొన్నివిషయాలు మేము కాదని అనం. పైగా మేము గర్విస్తాము దానికి అంత ఆర్భాటం చెయ్యటం ఎందుకు? "బ్రిటిషుప్రభుత్వాన్ని అంత మొందించటానికి ఇండియాబ్బ కొట్టటానికి సన్నాహం చేస్తున్నారు" ఇది ఇవాళటిమాటా? 1920 నుంచీ ఇది జరుగుతూన్న విషయమే బ్రిటిషువాళ్లు వెళ్లిపోవాలి అని నేను మొదట చెప్పినప్పటినుంచే యెల్లావుంటుంది? 1920 నుంచీ కూడా ప్రజోద్యమానికి సంతేమూ కృషిచేస్తూనే వున్నాం. కాంగ్రెసు నాయకుల ప్రసంగాలూ, కావించిన తీర్మానాలే యిందుకు సాక్ష్యం. ఓర్పుతో వుండలేని యువకులూ, యువకులేమి-పెద్దవాళ్లుగూడా ప్రజోద్యమాన్ని ప్రారంభించవలసిందని త్వరపడుతూ వచ్చారు ఈసంగతి నేను బాగా తెలిసినవాణ్ణి వాళ్లవుత్సాహానికి కళ్ళెంపడుతూవచ్చాను. నా ఆదుపుకు వాళ్లు ఆగుతూ చెప్పినట్లు వింటూవచ్చారని నేను కృతజ్ఞతతో చెప్పుకుంటున్నాను. అల్లాంటప్పుడు నా మాటలు, అ. భా. కమిటీ ప్రస్తావన అనవసరం. దురభిప్రాయానికి దారి తీయించటమే గ్రంథకర్త వుద్దేశం. 1942 ఏప్రిల్ 23-వ తేదీనుండి ప్రత్యేక సన్నాహాలు ఏవీ జరగలేదు.

రంధ్రాన్వేషణ

"ఈ ఉద్యమ అంతరార్థం, వుద్దేశ్యం బాగా తెలుసుకోవాలి"అని వుంది. వున్నదేదో అంతా నలుపు తెలుపులో కనిపిస్తూంటే వుద్దేశ్యాలేమో వెదకటం ఎందుకు. నా వుద్దేశ్యాలు ఎప్పుడూ స్పష్టంగానే వుంటాయని నిస్సందేహంగా చెబుతున్నాను. బ్రిటిషువాళ్లు ఎందుకు వెళ్లిపోవలసిందీ ఆసాంతం నేనందరికీ తెలిసేట్టే వర్ణించివున్నాను "బ్రిటిషువాళ్లు, భారతీయులూ- యుద్ధం అయ్యాక మాటకాదు-యుద్ధం సాగుతూవుండగానే విడిపోవటం వుత్తమం. ఇది ఉభయుల శ్రేయస్సుకి మంచిది. ప్రపంచ శ్రేయస్సుకనిగూడా అందునా? బ్రిటిషువాళ్లు వున్నంతకాలం జపానువాళ్లకు ఇండియాలో ఎర కనిపిస్తూవుంటుంది వాళ్లుపోతే ఎరపోతుంది అయినా దండయాత్ర తప్పదూ ఇండియా అంతకన్న బాగా - సంపూర్ణ సహాయ నిరాకరణాస్త్రాన్ని ప్రయోగించి రక్షించుకొంటుంది.

(హరిజన్ మే తేది 10-1942).

ఆ సందర్భంలో "కడుహత్తర కార్యం" అనినేను ప్రయోగించాను. దాన్ని తీసుకుపోయివుద్యమానికి అన్వయంచేశాడు గ్రంథకర్త. "పైగా మొదట్లో తెల్లవుకుసు లేపండా పోవాలనీ, మిత్రసేనలు బ్రిటిషుసేనలు ఇక్కడ వుండరాదనీ సంకల్పించాడు" అని రెండోపేజీ ఆఖరుపేరా చెబుతోంది నేను నా స్నేహితులూ నేను వ్రాసిన వ్యాసాలన్నీ చూశాం. కంచుకాగడాపెట్టి వెతికినా అవి మయం కనిపించలేదు

"బ్రిటిషువాళ్లు పోవాలని నేను అన్నదానికి కొందరు అపార్థంచేసుకుంటున్నారు. తనకు ఇంకేమీ అంటే ఇష్టమనీ, బుద్ధిపూర్వకంగా ఇండియానిడచి వెళ్లలేనని ఒకబ్రిటిషువాడు వ్రాశాడు. నా అహింసవల్లగూడా ఆయన అంగీకరిస్తున్నాడు." అధికారం చేతుల్లో పెట్టుకున్న వ్యక్తికి సామాన్యవ్యక్తికి కలుగుతున్న వ్యత్యాసం గమనించలేక పోయాడు. బ్రిటిషు ప్రజలతో భారతదేశానికి తగువులేదు. నాకు వందల కొద్దీ బ్రిటిషు స్నేహితులు వున్నారు. అంద్రూస్ స్నేహితులు ఒక్కటే చాలు బ్రిటిషువాళ్లతో నాబంధాన్ని కట్టిపెట్టటానికి" నేనింతే స్పష్టంగా వ్రాస్తే "తెల్లవుకుసు లేకుండా పోవాలని నా అభిప్రాయమని గ్రంథకర్త ఎల్లాగ వ్రాశాడో! అల్లా నాలాగుంది అనుకున్నారనికూడా. నాకు తెలియదు. అందుకు ఆయన ఆధారంచూపలేదు.

మైలాపూరులో తెలుగు హైస్కూలు

నిరాకరించుటకు ప్రభుత్వం సంజాయిషీ

మదరాసు, జూను 23:—ప్రభుత్వవిద్యాశాఖ కార్యదర్శిగారు మాకు యిట్లు వ్రాయుచున్నారు:—మైలాపూరులోగా నేనే క్రింద స్థాపింపబడిన తెలుగుపాఠశాలలో ఉన్నతతరగతులు స్థాపించుటగూర్చి సర్ అల్లాడి కృష్ణస్వామయ్య న్యాయమూర్తి సోమయ్యగార్లు విన్నవింపదలచగా విద్యాశాఖ డైరక్టరు దర్శనమివ్వలేదని పత్రికలలో మే 23 తేదీన ప్రకటింపబడినది అది సరికాదని విజ్ఞాపించగా తెలిసినది. పై తెలిపిన యిరువురు విద్యాశాఖ డైరక్టరును చూడకోవలేదు. 1943 నవంబరు 25 వ తేదీన వి ఎల్ ఎతిరాజులుగారు గౌ॥ న్యా॥ సోమయ్యగారి తరపున డైరక్టరుని చూచి ఆరోజునే గౌ॥ న్యా॥ సోమయ్యగారికి డైరెక్టరు లేఖ వ్రాయుచు, తిరువళిక్కేణిలో హిందూ హైస్కూలు, మైలాపూరులో పి. ఎస్. హైస్కూలున్నందున ఆ ప్రాంతాల తెలుగువారికి యిబ్బంది లేదనియు తెలుగు విద్యార్థులకు ప్రత్యేకంగా మిడిలుస్కూలు స్థాపింప నవసరంలేదనియు తెలిపిరి.

ఆంధ్ర వాణిజ్య సంఘం

మదరాసులోని ఆంధ్రవాణిజ్యసంఘం వారు డైరక్టరు జనరలు ఆఫ్ సివిలు సప్లయిసు అయిన సి. సి. దేశాయిగారికి నేడు సన్మానమొసంగి, అధికలాభాల ఆర్డినెన్సు అమలు జరపుటవలన వర్తకులకు గలిగిన యిక్కట్టులన్నిచ్చి దీర్ఘ ప్రణాళిక దాఖలు చేసిరి. దేశాయిగారు బదులుచెప్పుచు, ఉత్పత్తి ఖరీదు లేక రేవులో దిగిన ఖరీదనకుపైన నూటికి 20 మించి లాభాలు అనుమతించబడలేదని చెప్పిరి. వ్యాపారం తగ్గిపోయినచో నష్టపరిహారం దొరకదనిరి అది వర్తకుల దురదృష్టంగానే ఎంచాలనిరి. వస్త్రములు కొనేవారు శ్రద్ధకహించి కాషువిల్లు అడిగి ధరల లిస్టు చూపమని కోరట, నేరం చేసిన వర్తకులకు శిక్షలు వేయుట, దుకాణాలతనిఖీల వలన, వర్తకం న్యాయముగా ఆర్డినెన్సునకు కట్టుబడి కొనసాగగలదని చెప్పిరి.

దేశాయిగారు నేడు ఉదయము ముస్లిము వాణిజ్యసంఘం, సాయంకాలం దక్షిణ వాణిజ్యసంఘములకు పోయిరి.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు

మదరాసు, జూను 25:

శ్రీ బులుసు సాంబమూర్తిగారు మొన్న సాయంకాలం మదరాసు వచ్చి, నేడుదయం దత్తమండలాలసంచారానికి వెడలిరి.

సినిమాయజమానికి శిక్ష

యుద్ధచిత్రాలు ప్రదర్శించనందుకు

జోహ్మాల్, జూన్ 24: యుద్ధచిత్రాల ప్రదర్శించనందుకుగాను పూనాలో ఒక సినిమా యజమానికి రు. 1000 లు జుల్మానా విధింపబడినది. మేనేజరుకు 6 నెలలు శిక్షవిధించిరి.

వ్యవసాయ కళాశాలకు 5 లక్షలు

పూనా జూను 25: సేటు మఘశులాల నాగలబాయిగారు (బొంబాయి) గుజరాతునందు ఆనందు గ్రామంలో వ్యవసాయ కళాశాల స్థాపించుటకు రూ 5 లక్షలు కె. ఎం. ముంషిగారికి యిచ్చిరి. మరికొంత సహాయంచేయుమని బొంబాయి ప్రభుత్వానికి ముంషిగారు వ్రాసిరి.

ఒరిస్సాగొడవ

గోదావరీస్ మిశ్రా ప్రకటన

కటక్, జూను 24: ఒరిస్సా ప్రతిష్టంభనపై పండిత గోదావరీస్ మిశ్రాగారు ఈ విధంగా ప్రకటించారు: "ఆహార పరిస్థితిపై 1943 సంవత్సరం ఆఖరు మాసములలో పట్నాకిమిడి మహారాజాగారికి నాకు అభిప్రాయభేదం కలిగింది. ఒరిస్సాలోగల క్షోభ అంత ఎక్కువ కాదన్నారు. తిండి లేక చచ్చేవారు బంగాలు, మయూర్భంజ్, చెన్నరాష్ట్రంనుండి వచ్చేవారే గాని, ఒరిస్సులు కారని చెప్పి, విమర్శం ఎనుమతి చేయుమని అట్లని సగర్వంగా ఆయన ప్రకటించుచునేవారు. ఆహార పరిస్థితిపై నేను, ఆయన చేసే భిన్నప్రకటనలపై రాష్ట్రీయ తరులైన ఆగంతుకులు వ్యాఖ్యలు చేసే సరికి మా ఇద్దరి మధ్య భేదం మరింత అధికమాయెను.

"క్రమేపి బాజకీయ నిర్బంధితుల విడుదలచేయడాన్ని నేను ఆటంకపరచినానని అనడం కన్న సత్యదూరమైన వార్త మరొకటిలేదు. శాసనసభ సక్రమంగా వ్యవసరించవలెనంటే, కొందరేగాక అందరు (శాసనసభ్యులను) రాజకీయ నిర్బంధితులను విడుదల చేయవలెనని నేను ఎల్లప్పుడు కోరినాను. అట్టి విడుదలవల్ల నేను నా మంత్రిత్వాన్ని వదులుకోవలసివచ్చినాసరే, ఖాతరుచేయక, నేను ఆ కోర్కెను కోరినాను."

రెండవ రంగం

(1-వ పేజీ తరువాయి)

దూరంలో మాత్రమే వున్నవి. నగర పరిసరాలలో వున్న లామేరీ కెనార్డుస్ను మిత్రసేనలు చేసినవి.

కేన్ కు ఈశాన్యంగా వుభయపక్షాలకు మధ్య తీవ్రయుద్ధం జరుగుతున్నది. జర్మనులు తమ రక్షణ విధానంలో కేన్ కు ప్రాధాన్యం యిస్తున్నారన్న మాట. బ్రిటిష్, కెనెడియన్ సేనల పార్శ్వభాగాలను వెనుకకు తరిమివేయడానికి యీ ప్రాంతం జర్మనులకు వుపయోగపడుతుంది మొత్తంమీద కేన్ మొదలు టిల్లీవరకు యిప్పుడు యుద్ధం జరుగుతున్నది. హైరోప్లేన్లు వద్ద జర్మనులు కాంక్రీట్‌తో రక్షణలను నిర్మించారనీ రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

కాలెంటానుకు పశ్చిమంగా జర్మను సేనల ప్రతిఘటన తీవ్రతరమైంది హైరోప్లేన్లు రక్షణలను మిత్రసేనలు ధ్వంసంచేసిన చోట జర్మనులు విపరీతంగా మరఫిరంగికాల్పులు సాగించి అగ్నివర్షం కురిపిస్తున్నారు

ఘోరప్రతిఘటనను సాగించి, విధిలేక పోతేసేతప్ప, జర్మనులు హైరోప్లేన్లను వదలిపెట్టడం సంభవించదని సుప్రీమ్ కార్యాలయంలోని ఒక మిలిటరీఆఫీసరు తెలియజేస్తున్నాడు.

హైరోప్లేన్లతో రాతితో నిర్మించిన భవనాలు అనేకం వున్నందువల్ల వీధులలో బాహాబాహి యుద్ధాలు జరుపడానికి చాల అనువుగా వుంటుందట స్వల్ప పరిమితిపై స్టాలిన్‌గ్రాడ్ యుద్ధాన్ని పోలినయుద్ధం జరుగవచ్చు. హైరోప్లేన్లద్వారా ప్రతిరక్షణస్థానంకోసం జరుగుతున్న భీకరయుద్ధంలో జర్మనులు లొంగిపోయేసూచన ఎక్కడా కనిపించడంలేదని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన.

ప్రతి జర్మన్ సైనికుడు తన బొందిలో ప్రాణం వున్నంతవరకూ పోరాడి హైరోప్లేన్లను రక్షించవలసిందని నాజీలు ఉత్తర్వుజేసినమాట నిజమేననిసుప్రీమ్' కార్యాలయంలో తెలియవచ్చింది.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 24

న్యూయార్కు ప్రత్తి: జూలై 21.72/21.73 ఆగస్టు 21.05/21.06; డిసెంబరు 20.85 20.86 జనవరి 20.78/20.78 మార్చి 20.65/20.65 మే 20.46/20.46 స్పాట్ హూరు 22.44

జూలై (గరిష్టధర) 21.75
(కనిష్టధర) 21.70

చికరి

కొరకు చూపువారి వివరములు తెలిసికొనుడు

అశోక బ్రదర్సు,
రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ (దక్కన్).

గోదావరీ పుష్కర యాత్రికులకు మనవి

ఇదివరలో బెజవాడలో నడుపుచున్న నా ఆయుర్వేద ఫార్మశీని యిప్పుడు నా నివాసస్థానమగు రాజమండ్రిలోనే నడుపుచున్నాను. కావున పుష్కరములకుగాను రాజమండ్రి దయచేయువారు నా ఫార్మశీని దర్శింపకోరిక. ఇట్లు,

వా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.

కుగ్లర్ ఆసుపత్రి

గుంటూరు

40 పడకలుగల మిషన్ ఆసుపత్రికి క్రిస్టియన్ డాక్టరు కావలెను. కుగ్లర్ ఆసుపత్రికి యక్సురే శిక్షణగల మగ డాక్టరకూడ కావలెను. ఈ క్రిందివారికి దరఖాస్తుచేయుడు. హైర్మన్: యు. ఎల్. సి. ఎం మెడికల్ బోర్డు.

మొగలులక

ఎలెక్షన్ నోటీసు

శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము,
తిరువల్లిక్కేణి.

తిరువల్లిక్కేణి శ్రీ పార్థసారథి స్వామి దేవస్థానములో ధర్మకర్తల (బ్రాహ్మణేతర అగ్రవర్ణ హిందువుల) స్థానమునకు ఎన్నికయై పై విచారణలోనున్న మెంబరు స్థానములు రెండును ఖాళీగా నుండుటను పూర్తి చేయుటకుగాను 1944-వ సం॥ ఆగస్టు నెల 13-వ తేది ఎన్నికలు జరుపబడును. పై ఖాళీస్థానములకు అపేక్షకులుగా నిలుచు వారి యోగ్యతాంశములను, ఆ ఖాళీస్థానములకు అపేక్షకులకు గావలసిన యోగ్యతాంశములను వారు ఎట్లు కలిగియున్నారని నిరూపించుచు సదరు అపేక్షకుల సమ్మతిని అందుకై ఏర్పాటుపరచిన ఫారములో వ్రాతమూలముగ తెలుపుచును, రిజిస్టర్డు పోస్టులలో నిర్దిష్ట చేరవలతో నామినేషన్ కాగితములు పై దేవస్థానము సూపర్వైజరుగారి ఆఫీసులో 1944-వ సం॥ జూలై నెల 16-వ తారీఖు ఆదివారముయందు 8 ఘంటలు మొదలు 10 ఘంటలలోను సాయంకాలము 6 ఘంటలు మొదలు 8 ఘంటలలోను దాఖలుచేయబడవలయును.

ఆ. ఇళైయాళ్వారునాయుడు,
కార్యదర్శి.

మదురైక్షేత్రపాలకుడు ఆలయము, తిరువళ్లిక్కేణి 23-6-44

హోలో మోపతి వైద్యము

మా కాలేజీలో హోలోమోపతివైద్యము నేర్పబడును. ప్రైవేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 2 అణాలు తపాలుచీటి పంపుడు.

హోలోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడికోటపాలెం పోస్టు,
చోడవరం S. O విశాఖపట్నం జిల్లా.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు ఉపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.
తిరుపాలపెట్టై 278,
ఎగ్మూరు :: మద్రాసు.



GRIPE-COL
గ్రైపుకోల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వకకాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

ద్వితీయాధ్యాయము

ఆ మధురానగరి నామకరణోత్సవము జరిగెను. పేరేమి పెట్టగలరనని, చర్చలలో మాకిదేవి భారమంతయు పెద్ద యాతుబిడ్డమీద పెట్టెను. వంశనాయకుడు తా నేదేయో చెప్పెను. అడవి శాంతిశ్రీ భర్తృపక్ష మవలంబించెను. వేదాశీర్వాదానంతరమువరకు నిశ్చయము కాలేదు. శాంతిశ్రీ తనదాక వచ్చువరకు నంతగా నూరకుండెను. చివర కొమెనే యడిగెను. ఆమె పీరపురుషదత్తుని నామకరణము చేసెను. వెంటనే చక్రవర్తి మహారాజ మాకిపుత్ర శ్రీ పీరపురుషదత్తునని లిఖించెను. చక్రవర్తి యంగీకరించిన వెంటనే శాంతిశ్రీదేవి ముఖమండలమున నొక వికాసము కనుపించెను. కన్నులలో నొక బరువు తీసినట్లయ్యెను. కన్నులలోని బరువుతీసిన కెవరు చుంచిరి? మాకిదేవి గుర్తించెను. తరువాత నే కొంతమున మాకి శాంతిదేవులు కలసికొన్నస్వము పట్టుపుహిషి ఇట్టనెను, ఏదనె, ఎక్కువ కష్టము లేకుండనే పాగినది' శాంతిశ్రీ:- 'పిల్లవాని మెడలోనున్న భూర్జపత్రముపై నా యక్షరములే వ్రాసియుండెను. అట్లు జరుగుటయే న్యాయముకదా.' మాకి:- దత్తిశబ్దము సంబోధనముకలిగి యనును కొన్నాము. శాంతిశ్రీ:-మా తాతగారి పేరు చివరకూడా దత్తశబ్దముండెడిది. మాకి:- వలసినచో నదే పెట్టవచ్చును.

తరువాత చక్రవర్తి కౌర్తాంతికుల పిలచి పిల్లవాని జాతకము చూపించెను. వారు అతడు మహాచక్రవర్తియగునియు, అతని ఏలుబడిలో నిత్యోత్సవపాడ్యమీ మార్తాండుడు నడిమిట నుండునియు చెప్పిరి. వారి జోస్యము కొన్నిస్థలముల యందు సందేహానిశ్చత్తికలిగించెను. ఎచ్చటనుండియో తెచ్చిన బిడ్డకు చక్రవర్తిలక్షణములు పట్టునా? ఆ శిశువు తిప్పక మాకిదేవి గర్భమే యై యుండవలెను. కౌర్తాంతికులు మరియు చెప్పిరి.

పుత్రుని జాతకము ననుసరించి తండ్రి జాతకము చూడు పూర్వ లారుకాయలు గానుండును అని. పీరపురుషదత్తుడు కైవడ యేదు వచ్చిన నాటినుండి శాంతిశూలుని విజయుపరంపరకు పట్టుకొను కక్షియుండదని. చెప్పిన ప్రతివయసు ప్రజయుండ, సామంతులయందు ప్రతీక్షాభావమును తలయెత్తించెను. కౌర్తాంతికులు చెప్పినట్లు నేని అతడు మాకిదేవి పుత్రుడే పిల్లవాని కైదేడ్లు వచ్చెను. ఆ నాటి కిష్వాకు సామ్రాజ్యముయొక్క ముదల నులుగు రాజులయందు మాకూడాయెను. పీరపురుషదత్తుడు తేజస్సుచేత నేమి, పరాక్రమముల ప్రాయమునందే దికనించిన గుణపరంపరచేత నేమి అతడెవడో క్షుద్ర స్త్రీ గర్భమను సందేహమును పుట్టినచోట్ల పటాపంచలు చేసెను. అతని కైదవయేడు రాగానే శాంతిమూలుడు అగ్నిష్టోమయాగము చేసెను. పీరపురుషదత్తు ఎనిమిదవయేట సర్వమేధయాగము చేసెను. అశ్వమేధయాగము చేయునపుడు యయువు వంట పీరపురుషదత్తుడే పంపించెను. కుమారుడే సేనానాయకునిగా నియమించెను. మేధీయాశ్వము అశ్వగ కోవిల కళింగ దేశములయందు నసిపాళ్లుగా తిరిగెను. గర్ధభిలులు, ముందులు, తుఖారులు శకయవనుల ఎత్తి కోళ్లు పీపురుషదత్తుని ముందు నిలువలేదు. ఆ భీరులు లొంగిపోయిరి. శకమహాక్షత్రపులు తలలూగిరి. ఆంధ్రభృత్యులు దాసోహమనిరి. యువరాజశ్రీ పీరపురుషదత్త విజయుపరంపర విజయపుర ప్రతిగృహ విజయుధ్వాన పరంపరలతో నిండిపోయెను. శాంతిమూలు చక్రవర్తికి కుమారునియందలి యనురాగము మిన్నంటి నట్టదాయెను. పీరపురుషదత్తుడు మాకిపుత్రుడు ఊరిపు కొందరనుకొనినట్లు కృత్రకముగా నంతిపురికి చేర్చబడినవాడైనచో- నీ పరాక్రమ మెక్కడనే ఈ భాగ్యము మెక్కడనే కలవింక కోటరమున గండభేరుండము పుట్టగలదు. మాకిదేవి పుత్రప్రేమ నిరుపమానము. తల్లియందలి పుత్రుడయినరాగము సౌన్యతో గుర్లభము. ప్రేమరుంపిపచ్చిన ప్రేమకానిచో నింతటి స్థితిమక్షి కుండునా? ఒకప్పుడు చక్రవర్తికూడ కొంత యనుమానపడెను. ఆ సమయమున నాకస్మికముగా కుమారుడు దగ్గరకువచ్చి కౌగలించుకొనెను. అహో పరిష్వంగ సుఖము! జహాం జన్మపరంపరాదత్త దీపమద్భుత దీపకాంత్యా సన్నిహిత తేజః పరమాణుసంయోగముపలె మన్నది. ఆయానందాతిశయంతో గర్వపంక్తి యనులు విచ్ఛిన్నములాయెను. శాంతిమూలుడు ధర్మపథుడు. పీరపురుషదత్తుడు జన్మించక పూర్వమే మాకిదేవికి మరి సంతానము కలుగదని మరల వివాహమాడుమని పలుమారు దలచెప్పెను. పుత్రసంతానము లేనిచో సామ్రాజ్యము స్కంధశాఖానుని బాహుబలమున నభివృద్ధిపొందుననియు, తాసేకపత్నీవ్రతుడైననియు ప్రకృతివర్గమును మన్నించెను. రాజనీతియందు పరాక్రమమునందు తేజస్సునందు శాంతిమూలుడెంతో సమీపింపజాలినవాడో ధర్మమునను బంధుప్రేమయందును ఆర్ద్రమనస్కతయందును అంత సులభుడు. ఆయన చెవికి తన కుమారుని గూర్చిన పదికదంతులు విసిపించకపోలేదు. వాని నాయనయాదరించను లేదు- యాదరించకపోనూలేదు క్రమక్రమముగ నా మహాచక్రవర్తి మనోవీథినుండి యనమానము కాని యా యనుమానము తొలగిపోయెను. పీరపురుషదత్తుడు ముముక్షుర్గుల తల్లిని పోలి తన్ను పోలియుండెను. మాకిదేవి చక్కని నాసికయు లలితరపోలములు చక్రవర్తియొక్క విశాలనేత్రముల దీర్ఘబాహువులు పీరపురుషదత్తునియందు లిల్లి దండ్రుల పోలికలు పట్టి యిచ్చుచుండెను. పీరపురుషదత్తు డమగుపెట్టినచోటు పండిన పంట అతడు త్రోక్కిన నేల దిగ్విజయము అతనికి పదునాలేండ్లు వచ్చునాటికి సర్వరాజ్య వ్యవహారము లతనికి కరతలామలకములయ్యెను. ఎక్కిన జీను దిగకుండ విజయపురి పతిలేపర్వతగిరిప్రాకారము పరిశీలించి వచ్చును. అతని కంటి కెంపుగుండు నిలువగలవాడులేడు. మహాదండనాయకుడు విశాఖ స్కంధ నాయకుడు కూడ బావమరంది మాట కెదురాడలేడు. పీరపురుషదత్తుని తేజస్సు ముందు కట్టుకొని నిలవలవా రిద్దరే కనుపించిరి. ఒకడు చక్రవర్తి, రెండవ వ్యక్తి మేనత్త శాంతిశ్రీ శాంతిశ్రీ మాత్రము తట్టుకొని నిల్చుటయే కాదు మేనయల్లుని నాజ్ఞ మీద నడిపింపగల సుకుమార ప్రోద్బలము కలిగినది కూడ నయ్యెను. ఏమైన తన జన్మరహస్యమంతయు నా మెకే తెలిసినట్లు, ఆమె బలవనే తాను చక్రవర్తి కాదోవునట్లు ఇదవిద్ధమని వచియింపరాని యొక కృతజ్ఞతాభావముచేత నతని హృదయ మతనికి వశముకాక యుండెను. పీరపురుషదత్తుడు పెరిగిన కొలది శాంతిశ్రీ దేవి యాజ్ఞాలేఖ యతని పర్యకీలమునందు లేఖామూర్తి తాల్చిన నాటనుండి స్కందవిశాఖ నానుని యెదలో నొక సంశయము పొడచూపెను. విచారించినచో నా సంశయమునకు తావులేదు. తన బావగా రన్నచో పీరపురుషదత్తునకు మిక్కిలి గౌరవము, ప్రేమ. తమ్ముని చేత నడవి శాంతిశ్రీ చేయింపరానిది లేనట్లుండును. మరల చూచినచో నతనిచేత నెవ్వరు నేడియు చేయింపరానిదిగా నుండును. పీరపురుషదత్తునకు పరుగెనిమిదేండ్లు వచ్చినవి. ఆ నాటి కతడు మధ్యాహ్న మార్తాండుని వలె నుండెను కాని యతనికి వివాహము కాలేదు. వివాహమున కేమి, మేనత్త కూతుండ్రి యిద్దరున్నారు. కాని, పరమరహస్యమైన నిమయము రహస్యము యొక్క సూక్ష్మరజ్జువులు రహస్యములుగానే యుండి స్థూలమైన యారహస్యము పలుమంది నోటనానును. అది యెట్లు పొక్కునో భగవంతునకు తెలియవలసిన విషయము.

పీరపురుషదత్తుని మాకిదేవి పుత్రుడు కాడు, ఒకరాత్రి వేళ గాఢనిద్రకాల సమయమున నాకాశాకాశ్రీ యేకులవంగో తెలియదు. ఆ రాత్రి తాను కన్న శిశువును కృష్ణానదిపై పడవపై వచ్చి రాజాంతఃపురమున నిచ్చిపోయినది. అదియొక శాఖ: శాంతిశ్రీ తెచ్చినదనియొక శాఖ. శాంతిశ్రీ భర్తమహాస్కంధుని తంత్రమని మరియొకశాఖ చక్రవర్తియే దీనికి కారకుడని మరియొకశాఖ ఈ భేదములెట్లున్నను ప్రధానవిషయమునందు భేదములేదు.

ఈ వార్త పారంపరిగా దేశమునందుండనే యుండెను. ఆ విశ్వాసములోని గాఢత్వము పీరపురుషదత్తుని మాకిదేవి శాంతిమూలల పోలికచేతగాని ఆయన పరాక్రమాది గుణములచేతగాని చక్రవర్తి లక్షణములచేతగాని కొంచెమైన సడల లేదు. ఆయనకు సుకుక్షియు కుటుంబములవా రెవ్వరు పిల్లనిచ్చుటకు అంగీకరించలేదు. అతనితల్లి దేశకులముదో తెలియదు. అత డేకులస్థుడో వివాహ్యమైన అంశమైనది. ఇది ఇట్లుండగా మహాంజసోదరి శాంతిశ్రీదేవికి పదునేండ్ల కూతురున్నది. స్కందసాగరనాయుడు పుట్టిన తరువాత పదియేండ్లకు శాంతిశ్రీదేవి మరల గర్భవతియై యొక కూతురు కనెను. ఆమె పేరును శాంతిశ్రీయే. మరియు బ్రాహ్మీశ్రీదేవికి నిద్దరు కూతుండ్రు కలరు. పెద్దయామె పేరు బాపశ్రీ రెండవయామె పేరు పద్మశ్రీ. శాంతిశ్రీ తనకూతురు మేనయల్లునకు పెండ్లిచేసుకొమ్మన్నది. ఆమె పెద్ద మతిస్థురాలు. ఆమెకు వర్గావకాశ లేదు. అక్కగారి బలవంతమునవలన బ్రాహ్మీశ్రీ తన పెద్ద కూతురు బాపశ్రీని మేనయల్లునకిస్తుననెను. ఆమె భర్త కంగీకారము లేదు. కాని, యీ ద్వారమున మొదటినుండి చక్రవర్తి యనురాగము లేని తన సంసారము నుప చక్రవర్తికి నభిమానము యన్నాంగీకార ముపచరించెను. పీరపురుషదత్తునకు ఇద్దరు మేనత్త కూతుండ్రును ప్రేమకలదు. తండ్రివలె తాసేకస్త్రీ నకళబుద్ధికాదు ఈ యిద్దరు మేనత్త కూతుండ్రియందును తనకుగ ప్రేమ విజయపురి నుండనక ఎక్కుడుకు ఆతండ్రికొడుకు కాదనుటను గడిపుక పంపుతెర్కము బయలుదేరెను.

ఎన్నినాటి నుండి పీరపురుషదత్తుడు శాంతిశ్రీకి నారాబు మేరల్లుడు. ఆమె తన మేనయల్లునికి చెవిలో బద్ధనుతముగ నిన్నలను నూరిపోసెను భదంతాచార్యులు బౌద్ధాచార్యుడు అతడు బౌద్ధ స్థూపస్థిత యగుని నాస్తికశాస్త్రపుస్థాత ఆయనను కొందరు సింహళీయుడనీ, మరికొందరు మాళవీయుడనని యందురు. ఆయన అప్పుడప్పుడు విజయపురము వచ్చుటకలదు. వచ్చినపుడు శాంతిశ్రీదేవి ఇంట భిక్ష. అతడు మాధ్యమికుడు. ఆంధ్రదేశమును దెచ్చుటకైనను మాధ్యమికబౌద్ధమే ప్రబలియుండెను. ఈ మాధ్యమిక బౌద్ధములో కూడ నాంధ్రులుసాంప్రదాయము కలదు ఈ సాంప్రదాయములన్నియు తర్వాత తర్వాత విజృంభించెను. ఈభదంతు డాంధ్రదేశమున తర్వాత చెలరేగిన మహాసాంఘికాంధ్ర బౌద్ధమతమునకు పునాదివేసిన యాచార్యుడు శాంతిశ్రీ నాటికిఅరువదియేండ్ల శ్రీచక్రవర్తికి నరువది యేండ్లు కొడుకునకు పట్టాభిషేకముచేసి చక్రవర్తి వానప్రస్థుండనునని యందందు వినపడుచుండెను.

పీరపురుషదత్తునిది బ్రహ్మక్షత్రు. సుక్షత్రియుడైన మరియొక రాజుకూతును పెళ్లిగూడవలె. తర్వాత తన మేనత్త కూతుండ్రను. కదంబులు సుక్షత్రియులు. ఆరాజుకూతును శాంతియాలుడు తన కొడుకునకై యడిగెను. కదంబులు మాణవ్యగోత్రులు. ఇక్ష్వాకులు హారితసగోత్రులు. వారికి వీరికి ఇచ్చిపుచ్చుకొనుట లన్నవి. కాని ఈ సందర్భమున కదంబరాజు తన కూతుని పీరపురుషదత్తున కిత్తుననలేదు ఆమె పేరు భట్టిదేవి. కదంబులు బ్రాహ్మణసంప్రదాయమందు మునిగితేలువారు. వారు మేము క్షత్రియులమే కాదు. బ్రాహ్మణులమందురు. ఇక్ష్వాకులు నక్షేయ మరు. ఇక్ష్వాకుల ఋషులు ఆంగీర సాంబరీష యౌవనాశ్వులు. ఈఋషిత్రయము కలహితస గోత్రులు బ్రాహ్మణులు కలరు; కాని ఇక్ష్వాకులు క్షత్రియులే. శాతవాహన చక్రవర్తులు బ్రాహ్మణులనుటచేత శ్రీపార్వతీయులు కదంబులు మొదలైనవారు తాము కూడా బ్రాహ్మణులమని చెప్పుకొన్నచో గౌరవమని వారి యుద్దేశము.

కదంబరాజ దుహిత భట్టిదేవి, విద్యావతి బ్రాహ్మీశ్రీయంతయందక త్తె. ఆమెకును పీరపురుషదత్తునకు చేసికొనుట కిష్టము లేనట్లు తెలిసినదదానితో పీరపురుషదత్తునికోమాగ్ని ప్రభవిది. ధనుర్విద్యాపారంగతుడు, వ్యూహనిర్మాణనిపుణుడు, ఆజానుబాహుడు, గాంభీరస్కుడు, వృషస్కంధుడు పీరపురుషదత్తుడు తండ్రికికూడ చెప్పకుండ కదంబులపై దాడిసేసెను. కదంబులు సేనావాహిని పీరపురుషదత్తమహాపర్వతమునకు తాకి పేయి పాయలాయెను. కౌదంబులు సంధిచేసికొనిరి. పీరపురుషదత్తుడు భట్టిదేవితో విజయపురము పేరుచేసెను. ప్రజాహృదయములందు దాతో పీరపురుషదత్తునియెడ నభిమానము పెరిగెను. పీరపురుషదత్తు డన్యాయము చేయలేదు భట్టిదేవిని ప్రధానభార్యగా స్వీకరించెను. తాను చక్రవర్తియైనచో భట్టిదేవియే పట్టమహిషియగును. ఆమెయందు కలిగిన ప్రథమపురుషసంతానమే భవిష్యత్ చక్రవర్తి కాగలడు.

భట్టిదేవికి భర్తయందు ప్రేమకలదో! ప్రథమ సమాగమము నాటి రాత్రి భార్యాభర్త లిరువురు కలసిరి. ఆమె తన్ను భర్త యధిక్షేపించు నను కొనెను. అధిక్షేపించినచో తాను కత్తి నూరుకొని సిద్ధముగా నుండెను. ఆమెలోని రాచసత్తా బిందు బిందువున నుడుకుచుండెను. శరీరబలము చేత, సేనాబలము చేత తెచ్చినాడు. హృదయము నెట్లు వశపరచు కొనగలడు? కించిద్గన్నపర్శచేత నుండుట కభిముఖముగా నున్న యస్త్రీ ప్రద్యుమ్నుడు వలె నామె క్రోధమూర్తియై నిలచుండెను. సర్వాలంకార భూషితయై ఉప్పుడే పాలకడలి నుండి వలికి వచ్చిన యచ్చరవలె నిలచున్న యామెను చూచినంతనే పీరపురుషదత్తుని మనోభావ మంతయు విపరిణామముండెను. సుకుమారచాటు వాక్య తత్పరుడైన పీరపురుషదత్తుని ముందు భట్టిదేవి నిరాయుధురాలాయెను. ఆమె యుద్వేగ ప్రకృతి ఉద్వేగ ప్రకృతులు మనోవిగ్రహములయందొకదారి నడతురు. ఆ మార్గమునవారు నిశితవ్యగ్రులై యుందురు. వారిని మరియొక మార్గమున నెదుర్కొన్నచో వారు వెంటనే నిస్సహాయులగుదురు. వారు మనసా సిద్ధపడివచ్చినవారమార్గాభిముఖ్యము బ్రహ్మదేవునసను గడిపా తాత్పర్యము కాదు. పెరుమార్గమున నున్నవారిపదు రొక్కన్నచో వారు మరల దాని కాయత్తపడుబడు కొలను పట్టుదురు. శత్రువు వేగ దిగుచో తిరుగాలనుచు వారు పైన విజయము సాధింపవచ్చును. ఆనాడు పీరపురుషదత్తుడు భట్టిదేవివిూద విజయనుట్లు సాధించెను. ఆమె తాసేమిచేయు నన్నదో తాన యెరుగదు. భావములు, చాటూక్తులు, బతిమాలుటలు, ప్రసాధించుకొనుటలు, వేగాక్రమణలు హఠాచ్ఛంబనములు, ప్రార్థనాపరిధీనమనురోక్తులు. ఆమె భర్తకు లొంగిపోయెను. మరునాడు కాని యామె తన్ను తాకుటకులేదు. ఎక్కిన తరువాత పీరపురుషదత్తుని దిగ నీయకుండ ఆతండ్రికొడుకు కాదనుటను గడిపుక పంపుతెర్కము బయలుదేరెను.

ఎన్నినాటి నుండి పీరపురుషదత్తుడు శాంతిశ్రీకి నారాబు మేరల్లుడు. ఆమె తన మేనయల్లునికి చెవిలో బద్ధనుతముగ నిన్నలను నూరిపోసెను భదంతాచార్యులు బౌద్ధాచార్యుడు అతడు బౌద్ధ స్థూపస్థిత యగుని నాస్తికశాస్త్రపుస్థాత ఆయనను కొందరు సింహళీయుడనీ, మరికొందరు మాళవీయుడనని యందురు. ఆయన అప్పుడప్పుడు విజయపురము వచ్చుటకలదు. వచ్చినపుడు శాంతిశ్రీదేవి ఇంట భిక్ష. అతడు మాధ్యమికుడు. ఆంధ్రదేశమును దెచ్చుటకైనను మాధ్యమికబౌద్ధమే ప్రబలియుండెను. ఈ మాధ్యమిక బౌద్ధములో కూడ నాంధ్రులుసాంప్రదాయము కలరు ఈ సాంప్రదాయములన్నియు తర్వాత తర్వాత విజృంభించెను. ఈభదంతు డాంధ్రదేశమున తర్వాత చెలరేగిన మహాసాంఘికాంధ్ర బౌద్ధమతమునకు పునాదివేసిన యాచార్యుడు శాంతిశ్రీ నాటికిఅరువదియేండ్ల శ్రీచక్రవర్తికి నరువది యేండ్లు కొడుకునకు పట్టాభిషేకముచేసి చక్రవర్తి వానప్రస్థుండనునని యందందు వినపడుచుండెను.

పీరపురుషదత్తునిది బ్రహ్మక్షత్రు. సుక్షత్రియుడైన మరియొక రాజుకూతును పెళ్లిగూడవలె. తర్వాత తన మేనత్త కూతుండ్రను. కదంబులు సుక్షత్రియులు. ఆరాజుకూతును శాంతియాలుడు తన కొడుకునకై యడిగెను. కదంబులు మాణవ్యగోత్రులు. ఇక్ష్వాకులు హారితసగోత్రులు. వారికి వీరికి ఇచ్చిపుచ్చుకొనుట లన్నవి. కాని ఈ సందర్భమున కదంబరాజు తన కూతుని పీరపురుషదత్తున కిత్తుననలేదు ఆమె పేరు భట్టిదేవి. కదంబులు బ్రాహ్మణసంప్రదాయమందు మునిగితేలువారు. వారు మేము క్షత్రియులమే కాదు. బ్రాహ్మణులమందురు. ఇక్ష్వాకులు నక్షేయ మరు. ఇక్ష్వాకుల ఋషులు ఆంగీర సాంబరీష యౌవనాశ్వులు. ఈఋషిత్రయము కలహితస గోత్రులు బ్రాహ్మణులు కలరు; కాని ఇక్ష్వాకులు క్షత్రియులే. శాతవాహన చక్రవర్తులు బ్రాహ్మణులనుటచేత శ్రీపార్వతీయులు కదంబులు మొదలైనవారు తాము కూడా బ్రాహ్మణులమని చెప్పుకొన్నచో గౌరవమని వారి యుద్దేశము.

కదంబరాజ దుహిత భట్టిదేవి, విద్యావతి బ్రాహ్మీశ్రీయంతయందక త్తె. ఆమెకును పీరపురుషదత్తునకు చేసికొనుట కిష్టము లేనట్లు తెలిసినదదానితో పీరపురుషదత్తునికోమాగ్ని ప్రభవిది. ధనుర్విద్యాపారంగతుడు, వ్యూహనిర్మాణనిపుణుడు, ఆజానుబాహుడు, గాంభీరస్కుడు, వృషస్కంధుడు పీరపురుషదత్తుడు తండ్రికికూడ చెప్పకుండ కదంబులపై దాడిసేసెను. కదంబులు సేనావాహిని పీరపురుషదత్తమహాపర్వతమునకు తాకి పేయి పాయలాయెను. కౌదంబులు సంధిచేసికొనిరి. పీరపురుషదత్తుడు భట్టిదేవితో విజయపురము పేరుచేసెను. ప్రజాహృదయములందు దాతో పీరపురుషదత్తునియెడ నభిమానము పెరిగెను. పీరపురుషదత్తు డన్యాయము చేయలేదు భట్టిదేవిని ప్రధానభార్యగా స్వీకరించెను. తాను చక్రవర్తియైనచో భట్టిదేవియే పట్టమహిషియగును. ఆమెయందు కలిగిన ప్రథమపురుషసంతానమే భవిష్యత్ చక్రవర్తి కాగలడు.

భట్టిదేవికి భర్తయందు ప్రేమకలదో! ప్రథమ సమాగమము నాటి రాత్రి భార్యాభర్త లిరువురు కలసిరి. ఆమె తన్ను భర్త యధిక్షేపించు నను కొనెను. అధిక్షేపించినచో తాను కత్తి నూరుకొని సిద్ధముగా నుండెను. ఆమెలోని రాచసత్తా బిందు బిందువున నుడుకుచుండెను. శరీరబలము చేత, సేనాబలము చేత తెచ్చినాడు. హృదయము నెట్లు వశపరచు కొనగలడు? కించిద్గన్నపర్శచేత నుండుట కభిముఖముగా నున్న యస్త్రీ ప్రద్యుమ్నుడు వలె నామె క్రోధమూర్తియై నిలచుండెను. సర్వాలంకార భూషితయై ఉప్పుడే పాలకడలి నుండి వలికి వచ్చిన యచ్చరవలె నిలచున్న యామెను చూచినంతనే పీరపురుషదత్తుని మనోభావ మంతయు విపరిణామముండెను. సుకుమారచాటు వాక్య తత్పరుడైన పీరపురుషదత్తుని ముందు భట్టిదేవి నిరాయుధురాలాయెను. ఆమె యుద్వేగ ప్రకృతి ఉద్వేగ ప్రకృతులు మనోవిగ్రహములయందొకదారి నడతురు. ఆ మార్గమునవారు నిశితవ్యగ్రులై యుందురు. వారిని మరియొక మార్గమున నెదుర్కొన్నచో వారు వెంటనే నిస్సహాయులగుదురు. వారు మనసా సిద్ధపడివచ్చినవారమార్గాభిముఖ్యము బ్రహ్మదేవునసను గడిపా తాత్పర్యము కాదు. పెరుమార్గమున నున్నవారిపదు రొక్కన్నచో వారు మరల దాని కాయత్తపడుబడు కొలను పట్టుదురు. శత్రువు వేగ దిగుచో తిరుగాలనుచు వారు పైన విజయము సాధింపవచ్చును. ఆనాడు పీరపురుషదత్తుడు భట్టిదేవివిూద విజయనుట్లు సాధించెను. ఆమె తాసేమిచేయు నన్నదో తాన యెరుగదు. భావములు, చాటూక్తులు, బతిమాలుటలు, ప్రసాధించుకొనుటలు, వేగాక్రమణలు హఠాచ్ఛంబనములు, ప్రార్థనాపరిధీనమనురోక్తులు. ఆమె భర్తకు లొంగిపోయెను. మరునాడు కాని

మరిన్ని యౌవ్వనము

అనమామయున టానిక్

డిస్ట్రిబ్యూటర్లు: ఇ. సి. యమ్. పోస్టు బాక్సు 250, మద్రాసు.

అందరు ప్రధాన కెమిస్టులవద్దను దొరుకును.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన షరతులపై ఏజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ ఏజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
సేలం.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర లైబ్రస్టేమను పేరు తెలుపుసెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

నిల్వచేయడానికి అన్నిటికన్నా భద్రమయిన పద్ధతి

యుద్ధం ముగియగానే, మీరు పోగుచేసిన ధనం నష్టమయ్యేటట్లుంటే, మీరు యిప్పుడు కూడబెట్టుటవల్ల ప్రయోజనమేమి? మీరు నిల్వచేసిన ధనాన్ని బంగారం, నెండి, నగలు తయారయిన సామానులు - వీటిమీద పెట్టుబడి పెట్టినట్లయితే నష్టమే జరగవచ్చు. ఈ వస్తువుల చౌచ్చు ధరలు నేటినుంచే మామూలుకు పడిపోవచ్చు. అప్పుడు మీరు నిల్వచేసిన ధనం ఎక్కడవుంటుంది?

తెలివిలేనివాళ్లు యుద్ధసమయంలో విలువగల లోహాలన్నీ ఆస్తిని - దాని విలువ గమనించకుండా - గుడ్డిగా నమ్మడంవల్ల రమ భాగ్యం పోగొట్టుకొంటారనే విషయం గ్రహించడం ముఖ్యం. మీరు ఇటువంటిదానిలో చిక్కుకోనద్దు! మిగత వున్న డబ్బును మీరు సేవింగ్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద వినియోగించండి; ఒక్కొక్కదాని ఖరీదు రూ 10 లు, కాని, 12 ఏళ్ల తర్వాత దాని ఖరీదు పూచీగా రూ 15 లు. సేవింగ్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లను మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారున్నూ రూ 5,000/- లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టుబడి పెట్టిన ధనం

అన్ని విధాలా భద్రంగా వుంటుంది.

రిజిస్ట్రేషన్ - తెలివిగల ముందుజాగ్రత్త

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టు మాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిపెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీస్ క్యాష్ సర్టిఫికెట్లు, సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ ఊరి పోస్టాఫీసులో తెలుసుకొనండి.

సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంక్ వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

మదరాసు రేడియో

జూన్ 27 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 వి. బుబ్బులక్ష్మి 1-40; 2-30 రికార్డులు. 3-0; సా॥ 4-30 అప్పారావు(వీణ) సా॥ 5-30; రా॥ 10-0 టి. యస్. విజయలక్ష్మి 6-40 జంత్రనమ్యోకనం 7-0 యుద్ధానంతర విద్యుత్పత్తినియోగంగూర్చి తెలుగుప్రసంగం 8-0 వి. వి. పృథ్వీరాజు 9-0 వ్యాయామ క్రీడల విమర్శ (శ్రీ వి. పద్మనాభనాయుడు) 9-45 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్

హోమ్యోపతిక్
మందులు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో.

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

యీనాడు వేలకొలది
ఈవిధముగా చెప్పుచున్నారు



నా చిన్నతనంలో అతి అపాయకరమైన జబ్బువచ్చి (లీవర్ వ్యాధి) కలిగినప్పుడు దానివలన నన్ను కాపాడ గలిగినది భగవంతుని మాయ తప్ప మరొకటి లేదన్న పరిస్థితిదాక వచ్చినది. అనమయ్యో జమ్మిగారి లివర్ క్యూర్ నన్ను రక్షించినది. నేను బ్రతికి వుంటే అదికారణము.



పేరుగాంచిన డాక్టర్లచే శీతువులకు కడుపులో కలుగు జబ్బు వ్యాధులకు, తత్సంబంధమగు దుగ్ధతలకు 'ఉత్కృష్టమైన మందు'గా పొగడబడినది.

జమ్మిగారి
లివర్ క్యూర్
అన్నిచోట్ల అమ్మబడును.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్,
మైలాపూరు, మద్రాసు.
బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెజవాడ, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

కడుపునొప్పికి
గురిగాకుము

కడుపునొప్పిచే బాధపడుచున్న యెడల, అధిక పులుపుచే ఆ బాధ మిక్కుటమగు వరకు ఆలసింపక తక్షణమే నివారించుము మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరును సేవించుడు

ఈ పౌడరు కడుపునొప్పిని పోగొట్టి, అన్నాశయమందలి పులుపును, పుండును రూపుమాపును. ఇది నాలుగు విధములుగా పని చేయును. (1) ఎక్కువగా నున్న పులుపు హరించును (2) గాలిని, పిత్తమును పోగొట్టును. (3) మంటబెట్టెడి కడుపులో పలిగ్రహమును ఉపశమింపచేసి, పూర్తిగా నశింపచేయును. (4) జీర్ణశక్తిని తగ్గించు విష బీజములను నిర్మూలించును. ఈ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ వైద్యశాస్త్ర నిపుణులచే ఆమోదించబడి పేరొందినది.

సీసాలలోను మరియు ప్రత్యేకముగా చుట్టియుంచబడిన మోతాదు పొట్లములు కల అట్టపెట్టెలలోను దొరకును.

హెచ్చరిక!
చౌకరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్ మీద నుండు గ్రేడ్ మార్కు యున్నూ, ఆలెక్స్ సి. మెక్లీన్ సంతకమును గమనించుము.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
Alex. C. Maclean

గొప్పరకం గడియారాలు

బ్రాండెడ్ అండ్ లివర్ పిన్నింగు స్విస్ తయారీపు. వేళ బాగా దొరుకు 3 సంవత్సరాల గ్యారంటీ. క్రోమియంకేస్. సుంద్రమైన రేక పలురంగులు చేతిగడియారము రూ. 14-8. మేలురకము రూ 16 8 స్త్రీలపైజు రూ 18 రోల్డు గోల్డు రూ 22. క్లోయిస్టర్ రూ 25. మేలురకం రూ 30. రోల్డుగోల్డు 10కరాట్ రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ 10 రేరు. 4-2 గడియారాలకై వ్రాయుచితం. స్టాకులోనుంటేనే కొనండలదును.
H. DAVID & Co.,
(A. M.) Post Box No. 11424.
Calcutta.

బందరు తాలూకా రైతు సభ

పెదనలో సమావేశం

పెదన, జూను 22: బందరు తాలూకా రైతుమహాసభ సాయంకాలము పెదన గ్రామములోని దయానంద ఆశ్రమములో శ్రీ కాశీనాథుని పున్నయ్య మల్లికార్జునుడుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ మైసేరి రామకోటయ్యగారు పతాకోత్సవమును జర్పగా జాతీయపతాకం ఎటులనీ ప్రపంచమంతటనీ తెలిపి ప్రతిభారతీయుడును తన జాతీయపతాకముక్రింద స్వరాజ్యసంపాదనకు పాటుపడవలెనని హెచ్చరించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ భట్టిప్రోలు కోటయ్యగారు సభకు రాజాలనందున వారి పుత్రులు శ్రీ కుమారస్వామిగారు అతిథులను సభ్యులను ఆహ్వానించిరి. శ్రీ కొనసరాజు జనపయ్యగారు సభ ప్రారంభోత్సవము చేయుచూ ఎప్పుడు రైతు సుఖజీవనము కలిగియుండునో అప్పుడే ప్రపంచ కళ్యాణమునకు దారి ఏర్పడునని యా, ప్రపంచములో ఎట్టి అరాజకముగాని, గొప్ప మార్పులు జరిగినా రైతు దుర్భిక్షుడగుట వలనే యనియు నుడివిరి. యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలలో, ఈ దేశములో రైతులు మెజారిటీలో యున్నందున, ప్రపంచములో అన్నిదేశములలో మెజారిటీ పార్టీ ప్రభుత్వమువలె రైతు ప్రభుత్వము ఏర్పడాలియని, రైతు రాజ్యంరావాలి, భూమిని దున్ని పండించేవాడే భూస్వామిగాని జమీందారులు కారు.

అధ్యక్షులు ఉపన్యసించుచూ రైతు విదేశ పరిపాలనకు ముందు బానిసలుగా పరిక్షీణించెనని. రైతులోకము, దేశము బాగుపడాలంటే విదేశపరిపాలన పోయి రైతురాజ్యము రావాలి. రైతులకు ఇబ్బందులున్నప్పటికి స్వరాజ్య సంపాదనకు త్వరపడగలమార్గము లన్వేషించాలి. దత్తమండలములోను, యితర ప్రాంతములలోను ప్రాజక్టులు కట్టవలసియుండియు ప్రభుత్వము పూనుకొనుటలేదు. బెంగాలు రాష్ట్రములోని కరువువంటిది మరియే స్వతంత్ర ప్రభుత్వములు గల దేశములో నైనా వచ్చిన ఆ ప్రభుత్వమును ప్రజలు రద్దుచేసేవారు. కాని యిండియాలో పరదేశీయుల పరిపాలనయుండుటచే క్షామబాధ తప్పుటకు అవకాశములేదు. శ్రీయుతులు గోనుపల్లి వెంకటసుబ్రహ్మణ్య గుప్తగారు దేశములోని ప్రభుత్వవైఖరిని ఎత్తిచూపించి జమీందారీ బిల్లు తయారుచేయబడినదానిని మద్రాసు ప్రభుత్వమువారు చట్టముచేయలేదనిరి. ప్రజలు వీరత్వమును, శూరత్వమును చూపాలి. దేశమును దాస్యశృంఖలములనుండి విడిపించగలవాడు గాంధిమహాత్ముడొక్కడే ఆయనే భారతీయులకు నిజమైన ప్రతినిధి అని చెప్పెను.

ఈ సమయములో అప్పటికి కమ్యూనిస్టు పార్టీవారు పంపిన ప్రశ్నలకు జవాబులివ్వవలెనని శ్రీ పదమటి కోటేశ్వరరావుగారు కోరగా జవాబులు తర్వాత చెప్పబడునని తెలియపర్చినప్పటికి ఉపన్యాసము క్రమపద్ధతిని జరుగకుండుటకు క్రాసు ప్రశ్నలు కురిపించుటచే, కోటేశ్వరరావుగారిని అధ్యక్షులు మహాభినయావళికి కట్టుబడియుండేనే కమ్యూనిస్టుల ప్రశ్నలకు సరియైన సమాధానాలు నిచ్చుటకు వీలుపడునని చెప్పినను కోటేశ్వరరావుగారు వారి కమ్యూనిస్టు సోదరులు అల్లరిచేయుచూ సభను తీడిపోయిరి.

శ్రీయుతులు యెర్నేని సుబ్రహ్మణ్యంగారు, డా. పోతరాజు శోభనాచలపతిరావు వగైరాల ఉపన్యాసానంతరము ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడెను. తీర్మానములు:— మహాదేవ దేశాయి, మాతా కస్తూరిబాయి గాంధి, శ్రీమతి అబుల్ కలాంఆజాదు, ఆర్. యస్. పండిట్, మేమరపు రామదాసుపంతులుగార్లు, శ్రీ జయరాఘవాచార్యులుగారు, పి. సి. రే, త్రిపురనేని రామస్వామిగార్ల మరణమునకు చింతిల్లుచూ వారికుటుంబములకు సానుభూతి తెల్పిరి. గాంధిమహాత్ముని విడుదల చేసినందున సంతోషము తెల్పుచూ ఈ అవకాశమును పురస్కరించుకొని ప్రభుత్వము దేశములోని రాజ్యాంగప్రతిష్టంభనమును తొలగించవలెనని ప్రభుత్వమును ఆశించిరి. గాంధిమహాత్మునకు సత్వర ఆరోగ్యసిద్ధికి ఆశించుచూ వారి నాయకత్వమునట్లు సభవారు అచంచల విశ్వాసమును వెల్లడించిరి. ఇటీవల మదరాసు హైకోర్టువారు మైనరు ఈనాముగా కల్గియున్న ఈనాంగ్రామములు హోల్ గ్రామ ఈనాముగా వర్తించవని యిచ్చిన తీర్పు 1936 సం. ము మద్రాసుఎస్టేటులన్యాండు ఆక్టు సవరణచట్టమును ప్రయోజనరహితమొనర్చి ఈనాం రైతులను తిగ్గి దావాల పాలుజేయుచున్నది గనక ప్రభుత్వమువారు ఎస్టేట్సులన్యాండు ఆక్టును 1936 సం॥రపు సవరణచట్ట అభిప్రాయమునకు అనుగుణ్యముగా సవరించి ఈనాంరైతులను దావాలనుండి కాపాడవలసినదని ప్రభుత్వమును సభవారు కోరిరి. భారతదేశములో జాతీయప్రభుత్వ స్థాపన జరుగనిదే ప్రస్తుత క్లిష్టసమస్యలనుండి రైతాంగము బయటపడి పురోభివృద్ధిపొందుటకు అవకాశ మేమాత్రము లేదుగనుక ప్రభుత్వము వారు వెంటనే భారతజాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వమును సభవారుకోరిరి. రైతులకు అవసరమైన వ్యవసాయపరికరములు ధరలు ఎన్నో రెట్లు పెరిగియున్నవి. అందులో కొన్నింటికి మాత్రమే ప్రభుత్వము కంట్రోలు ధరలు నిర్ణయించిన వస్తువులుకూడా పత్తికలు చాటున విపరీతధరలకే విక్రయించుచున్నారు. కాబట్టి కంట్రోలు ధరల నిర్ణయం ప్రకారం కోఆపరేటివ్ సంఘములు, ప్రభుత్వ డిపోలు, గ్రామ పంచాయితీలు మున్నగు వాటికి మాత్రమే అమ్ముటకు లైసెన్సు లిచ్చి తక్కిన విడివర్తకులు అమ్మకుండ నిషేధించవలెనని ప్రభుత్వమును సభవారు కోరిరి. ఈ జిల్లాలో ధాన్య పర్చేసింగు ఆఫీసరు మొదలగువారు పండించు రైతులకుటుంబములకు వ్యవసాయ ఖర్చులకు ఆ గ్రామ జనాభా కవసరమైన ధాన్యమును మిగల్చకుండా, సరిగా తయారుకాబడని గ్రామాధ్యక్షుల పట్టికలపై ఆధారపడి రైతులవద్దనుండి నిరంకుశముగా ధాన్యమును కమాండీరు చేయు విధానమును ఈ సభవారు తీవ్రముగా ఖండించుచూ, గ్రామములోని ప్రజాప్రతినిధుల సంఘములచే తయారుచేయబడిన ధాన్యపు పట్టీలమీద ఆధారపడి పైన తెలిపిన అవసరములకు పోను మిగిలిన ధాన్యమునే కమాండీరు చేయమని ప్రభుత్వమువారికి ప్రత్యేకముగా జిల్లా కలెక్టరుగారికిని, గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారికిని విన్నవించిరి. ఇటీవల కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధాన్యమునకు నిర్ణయించిన ధరలలో సంచీ ధరలు చేరియున్నవి గాన, ఆ ధరలలో సంచీ ధరలను వేరుచేయాలని కోరిరి.

పల్నాడు తాలూకా రైతు మహాసభ

దాచేపల్లిలో సమావేశము

దాచేపల్లి: ఈ 18, 19 తేదీలలో ఆంధ్రరాష్ట్రరైతు సంఘాధ్యక్షులు శ్రీ కడియాల గోపాలరావుగారి అధ్యక్షతను పల్నాడుతాలూకా రైతుమహాసభ జరిగింది.

తెనాలి, రేపల్లెతాలూకా రైతుసంఘం ఆహార కమిటీలద్వారా ధాన్యం విరివిగా సప్లయి అయ్యేమార్గం చూడాలనీ, మంచు పుదారులైన పెద్ద రైతులందరు తమ అవసరాలకు పోను విరిగెలు బీదలకు సక్రమమైన ధరలకు కొలవాలనీ, పల్నాడుసమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే జాతీయసమస్యగూడ పరిష్కారం కావాలనీ, ఐక్యతతో ఆహారసమస్యాపరిష్కారానికి సాగిరండని అధ్యక్షులు తమ ఉపన్యాసంలో చెప్పారు.

శ్రీ కోలా సుబ్బారెడ్డిగారు ఆహ్వానోపన్యాసం చదివారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎర్రజెండా ప్రతిష్ఠాపన గావించారు.

జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారు తమప్రారంభోపన్యాసంలో- జిల్లా రైతుసంఘం పల్నాడుతాలూకా క్షామనివారణకై కృషిచేస్తున్నదనీ, పల్నాడు కరువునివారణ సంఘసభ్యులు పల్నాడు తాలూకాలో పర్యటనంచేసి ప్రచారం చెయ్యడంవల్ల యింకా ఎక్కువ వుపయోగముంటుందనీ సూచించారు.

శ్రీ రావి చినఅమ్మయ్య, శ్రీ మువ్వా అంకమ్మ, శ్రీ మోత్కల అమరారెడ్డి, శ్రీ కాపూరి వెంకయ్య, శ్రీ కోలా కేశవరెడ్డి, శ్రీ కాశావజ్ఝల శేషయ్య, కరీం సాహెబ్ గార్లు ప్రసంగించారు.

వైజ్ఞానిక ప్రదర్శనం జరిగింది 19 ఉదయం ప్రతినిధులమహాసభ జరిగింది.

తీర్మానాలు

పి. సి. రే, ఆజాద్ పతి, కస్తూరిబాగార్ల మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చారు.

మేళ్లవాసు, వాసులేరు, భట్టువారిపాలెం, గాదెరాపల్లెల్లో ప్రాజెక్టులు వేయాలనీ, చంద్రవంకకు జమ్మలమడకవద్దగ, వేడిమంగళం, గోలివాసులకు ఆనకట్టలుకట్టి నీటిపారుదలకు పథకాలు కల్పించాలనీ మంచికల్లువద్ద నీటిబుగ్గకు కట్టవేయించాలనీ తీర్మానించారు కండ్లకుంట అడిగిలోని 1600 ఎకరాలు పిడుగురాళ్ల పంచాయితీ కిజర్వులోని 500 ఎకరాలు సాగుకు లాయకీ అయిన భూములను సాగున కివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇగ్రిగేషను చెరువులకు వరమ్మతు చేయించాలనీ, ఎరువులు విరివిగా యిప్పించాలనీ వ్యవసాయ పనిముట్లకు యిప్పు పరికరాలను కంట్రోలు ధరలకు సప్లయి చేయాలనీ కోరారు. ఆహార సమస్యాపరిష్కారానికి మరికొన్ని సూచనలిస్తూనూ కొన్ని తీర్మానాలు తీర్మానించారు.

రేషనింగ్

జూన్ 23: గుంటూరులో రేషనింగ్ చక్కగా పనిచేయుచున్నది కాని రేషనింగ్ డిపోలకు రవాణాచేయు బియ్యము బాగుగాలేదు. బియ్యము నూకలు, పొట్టు, రాళ్లతో కూడియున్నవి. అధికారులు ఈవిషయమై యెలాటి శ్రద్ధ కనబరచినట్లు లేదు.

కాశ ఫేమాత్రము లేదుగనుక ప్రభుత్వము వారు వెంటనే భారతజాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వమును సభవారుకోరిరి. రైతులకు అవసరమైన వ్యవసాయపరికరములు ధరలు ఎన్నో రెట్లు పెరిగియున్నవి. అందులో కొన్నింటికి మాత్రమే ప్రభుత్వము కంట్రోలు ధరలు నిర్ణయించిన వస్తువులుకూడా పత్తికలు చాటున విపరీతధరలకే విక్రయించుచున్నారు. కాబట్టి కంట్రోలు ధరల నిర్ణయం ప్రకారం కోఆపరేటివ్ సంఘములు, ప్రభుత్వ డిపోలు, గ్రామ పంచాయితీలు మున్నగు వాటికి మాత్రమే అమ్ముటకు లైసెన్సు లిచ్చి తక్కిన విడివర్తకులు అమ్మకుండ నిషేధించవలెనని ప్రభుత్వమును సభవారు కోరిరి. ఈ జిల్లాలో ధాన్య పర్చేసింగు ఆఫీసరు మొదలగువారు పండించు రైతులకుటుంబములకు వ్యవసాయ ఖర్చులకు ఆ గ్రామ జనాభా కవసరమైన ధాన్యమును మిగల్చకుండా, సరిగా తయారుకాబడని గ్రామాధ్యక్షుల పట్టికలపై ఆధారపడి రైతులవద్దనుండి నిరంకుశముగా ధాన్యమును కమాండీరు చేయు విధానమును ఈ సభవారు తీవ్రముగా ఖండించుచూ, గ్రామములోని ప్రజాప్రతినిధుల సంఘములచే తయారుచేయబడిన ధాన్యపు పట్టీలమీద ఆధారపడి పైన తెలిపిన అవసరములకు పోను మిగిలిన ధాన్యమునే కమాండీరు చేయమని ప్రభుత్వమువారికి ప్రత్యేకముగా జిల్లా కలెక్టరుగారికిని, గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారికిని విన్నవించిరి. ఇటీవల కృష్ణాజిల్లా కలెక్టరుగారు ధాన్యమునకు నిర్ణయించిన ధరలలో సంచీ ధరలు చేరియున్నవి గాన, ఆ ధరలలో సంచీ ధరలను వేరుచేయాలని కోరిరి.

తెనాలితాలూకా ఆహారకమిటి

కార్యవర్గసమావేశము

తెనాలి, జూన్ 22: తెనాలి రేవన్ల్ కబ్బులో శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను తెనాలితాలూకాఆహారకమిటి కార్యవర్గసమావేశము జరిగి ఈ క్రింది తీర్మానములు గావింపబడెను. లోగడ తాలూకా ఆహారకమిటివారు చేసిన తీర్మానము నుసరించి ప్రస్తుతం రాష్ట్రఆహారపరిస్థితివిమర్శించు సూచనలు కలించుచున్నందున ప్రభుత్వరాష్ట్రఆహారమహాసభ జరుపుటకు యీతాలూకా ఆహారకమిటియే ఆహ్వానసంఘముగా ఏర్పరచుచు తదితరులనుగూడ ఆహ్వానసంఘ సభ్యులనిగా చేర్చుటనుటకు అధ్యక్షులకు అధికారమొసంగుచూ ప్రస్తుతం పట్టణములలో రేషనింగు అమలునం దుండుటవలన తాలూకాలోని తదితర పల్లెలలో విరివిగా బియ్యపుసప్లయి సదుపాయాలు సరిగా లేనందువలన ఆయాగ్రామములలోని బీదప్రజలు బియ్యము దొరకక చాలా యిబ్బంది పడుచున్నారు. కాన ప్రతి గ్రామమునకు కంట్రోలు రేట్లకు బియ్యమునమ్ముటకు అధికారము పొందిన డిపోలను తెరువవలసినదిగా ప్రభుత్వం వారిని కోరుచు, ప్రస్తుతం తాలూకాలోని పలే గ్రామాలలో పోయుచున్న కిరోసిన్ చాలనందువలన రైతులు కూలీలు చాలా యిబ్బందిపడుచున్నందువలన ప్రతి గ్రామములోను కిరోసిన్ రేషన్ డిపోలు కోఆపరేటివ్ స్టోర్సుకు యిచ్చి యింటికి 1 కి కనీసం 4 సీసాలైనను సప్లయి చేయవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుచూ, ప్రస్తుతం పల్లెటూళ్లలో వున్న ప్రయివేటు కిరోసిన్ లైసన్సుదారులకల్ల పంపకం సరిగా లేనందువలన సదరు ప్రయివేటు లైసెన్సులను రద్దుచేసి అన్ని కిరోసిన్ డిపోలను సదరు స్టోర్సులద్వారా ఏర్పాటు గావింపవలసినదని తీర్మానములు గావించిరి.

తెనాలిలో ఆర్యవైశ్య మహాసభ

జూను 22: తెనాలి శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో శ్రీ కొల్లిపర శ్రీ రామమూర్తిగారి అధ్యక్షతను పట్టణ ఆర్యవైశ్యులందరు సమావేశమై. 10 వ ఆర్యవైశ్య యువజనమహాసభ స్త్రీల శాఖవారు శ్రీమతి చేజర్ల రామరత్నమ్మ, కె తులసీదేవి, కొల్లా కాశీవిశ్వనాథం గుప్తగార్లు సదరు మహాసభ తీర్మానాలను గురించియు, బీదవైశ్య విద్యార్థులకు హాస్టలు వగైరా సౌకర్యములు కలుగజేసి వైశ్య యువజన విద్యాభివృద్ధికి వైశ్యులంతా తోడ్పాటు గావించాలని ఉద్బోధించారు.

చుట్టలపనివాళ్లు

కాకినాడసంఘ సమావేశం

కాకినాడ, జూను 20:— కాకినాడ చుట్టల పనివారల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ సి. కె రావు అధ్యక్షతక్రింద లేబరుయూనియను ఆఫీసులో యీరోజున జరిగింది.

ఈ క్రిందితీర్మానము లామోదించబడెను: "ప్రభుత్వమునుండి నెలకు పదమూడువేల రూపాయిలు పుచ్చుకొనుచున్న రాడికల్ డెమొక్రాటిక్ పార్టీసభ్యులు యజమానుల సహాయముతో కార్మిక సంఘములలో ప్రవేశించి సంఘములను విచ్ఛిన్నము చేయజూచుచున్నారు. దీనికి తార్కాణంగా చామర్లకోట పంచదార ఫ్యాక్టరీలో ఇదివరలో ఒక రిజిస్టర్డుసంఘమున్నప్పటికి మరల ఆ పేరుతోనే యీ నెల 1 వ తేదీని ఇంకొకసంఘమును స్థాపించి రిజిస్ట్రేషను చేయించదలచినారు. ఇటువంటిపనులు కార్మికసంఘ విచ్ఛిన్నములకు కారణము. కాబట్టి వీరిని కార్మికులు నమ్ముటగాని, ఇటువంటి సంఘములను ప్రభుత్వము రిజిష్టరు చేయించుటగాని కూడదని యీ సభవారు హెచ్చరించుచున్నారు.

"పట్టణములో రేషను బియ్యంధర తగ్గవలెనని, కొలతలు సరిగా నుండవలెనని తీర్మానించుచున్నారు."

ముస్లిము కాలేజిలో విద్యార్థినులు

మదరాసులోని మహమ్మదను కాలేజీయందు విద్యార్థినులను చేర్చుకొనుటకు నిశ్చయించి, ఆ నిర్ణయం మారదని దెబ్బుచు ప్రభుత్వంవారొక ప్రకటన గావించిరి. ఈ విషయమున మహమ్మదీయ పెద్దలరాయబారం అడ్వైజరు వద్దకు వచ్చెనని దెబ్బుచు, ముస్లిములు యిదివరకు పురుషులున్న పాఠశాలలకు, మెడికలు కాలేజికి తమ బాలికలను పంపుచుండిరి. కావున, యిపు డీ కాలేజికి పంపుటకు ఆక్షేపణయుండరాదనియు, బాలుర పాఠశాలలకు బాలికలను పంపాలను బలవంత మేమియు లేదనియు, పెక్కు మంది ముస్లిము లిందు కంగీకరించిరనియు, అందుచే మహమ్మదీయ కళాశాలలో స్త్రీలను చేర్చుకొన నిశ్చయించిరనియు తెలిపిరి. కాలేజీలో పరదా యేర్పాటులు చేయబడు ననిరి.

కి॥ శే॥ పి. సి. రే

బెజవాడలో సానుభూతి సభ

బెజవాడ, జూన్ 19: కి. శే. ప్రఫుల్లచంద్రరాయిగారి మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చుటకు 19 వ తేదీన హనుమంతరాయ గ్రంథాలయములో సభ జరిగింది. డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు అధ్యక్షత వహించారు.

ఆచార్య రాయ్‌గారు శాస్త్రాభివృద్ధికి పరిశ్రమాభివృద్ధికి భారతజాతీయ జీవనమునకు వికాసం కల్గించుటకుచేసిన అపార సేవనుగురించి, వారిరాడంబర జీవితాన్ని గురించి గుణగణాలనుగురించి శ్రీ ఘంటసాల సీతారామశర్మగారు, జె. వి. కె. కల్లభరావుగారు (ఆంధ్రగ్రామ్యవిద్యార్థి ఫెడరేషన్) డాక్టర్ అచ్చమాంబ, డా॥ నోరి రామశాస్త్రి, శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు, డా॥గోవిందరాజులునాయుడుగార్లు(వైర్‌మన్) ప్రశంసిస్తూమాటలాడారు.

అఖిలభారత ఆయుర్వేద మండలకు అధ్యక్షులుగా ఉన్న యమ్. కె ముఖర్జీగారుగూడా సభలో పాల్గొని రాయిగారి జీవితకృషిగురించి మాట్లాడారు. డా॥ ఆచంట లక్ష్మీపతిగారు, రాయ్‌గారు ఆయుర్వేద శాస్త్రమునకు చేసినసేవను గురించి మాట్లాడారు.

పురజనులందరి తరపున సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానం ఏకగ్రీవంగా చేయబడినది.

జూను 20: రామమోహన ధర్మపుస్తకభాండాగారమందు అడ్వకేటు సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను జరిగిన సభయందు పి. సి. రేగారి మరణమునకు సానుభూతి తెల్పుచు వారి ఆత్మశాంతి కోరుచూ తీర్మానించిరి.

అచ్చట తర్వాత జరిగిన సోవియటు మిత్రమండలి సభకు రాజగోపాలాచార్యులుగారే అధ్యక్షతవహించిరి అందు కే. సత్యనారాయణ, రహీంగార్లు వుపన్యసించుచూ బొంబాయిలో జరిగిన సభావృత్తాంతం చెప్పిరి.

అభినందన సభ

బెజవాడ, జూన్ 20: రెవెనుము రామలింగం నాయుడుగారు, కె. కనకయ్య నాయుడుగారు ఆనరరీ బెంచి మేజిస్ట్రేట్లుగా తిర్గి నామినేటు కాబడినందులకు గాను వారి నభినందించుటకు రావు బహదుర్ గొల్లపూడి నరసింహారావుగారి అధ్యక్షతను సభ జరిగెను. అందు రా॥ సా॥ డాక్టరు గోవిందరాజుల నాయుడుగారు, పి. సూర్యనారాయణగారు, చల్లపల్లి సూర్యనారాయణగారు వుపన్యసించిరి. ఆ సందర్భములో డి. వెంకట సుబ్బయ్య, సి. హెచ్ సూర్యనారాయణగార్లు అల్పాహార విందొవ్వగా.

గవర్నర్ పేటలో హైస్కూలు

గవర్నరుపేటలోని మునిసిపల్ బ్రాంచి స్కూలునందు అయిదవఫారం పెట్టుటకు ప్రభుత్వమువారు అనుమతి నిచ్చిరి.

మహామ్స్ పిల్సు
అనలైన దాంపత్యసౌఖ్యమునకు
హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్స్ సైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.
ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరి వాడుకదారులందరికి
"అలిరాక్సు"? సింథెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరిదైన యెమెరీ
తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O
ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యెమెరీలకన్నను మిల్లులకు మేలైనది.
"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును రైలుమార్గాలవారికిని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

కేరళ వాష్ వెల్
సబ్బులో గుడ్డలు వుతుక్కొని ఆదాచేసుకోండి
వాష్‌వెల్ ఏవిధంగా వుపయోగించి ఆదాచేస్తుందో చూడండి:
కొంచెం వాష్‌వెల్‌తో రుద్దితే నురుగు పుష్కలంగా వస్తుంది. కొంచెం సబ్బు చాలును - అందుచేత సబ్బులో ఆదా అవుతుంది.
దానినురుగుతో ఉతికినగుడ్డలు చాలకాలం మన్నుతవి - అందుచేత గుడ్డలలో ఆదా.
వాష్‌వెల్ నురుగుతో గుడ్డలు శీఘ్రంగా తెల్లబడి శుభ్రంగా వుంటవి - ఈవిధంగా కాలంలో ఆదా అవుతుంది.
దానినురుగు గుడ్డల్లోవున్న మురికినంతా సులభంగా లాగివేస్తుంది-అందుచేత కాయకష్టం తగ్గుతుంది.
వాష్‌వెల్ సరసమైన ఖరీదులో దొరకు గుడ్డలసబ్బు-అందుచేత ఖరీదులో ఆదా అవుతుంది.
తయారుచేసింది.
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S I. 4

శ్రీ గనోక్సెల్ అన్నిచోట్ల దొరకును
అన్నిరకాలగు అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

బ్రహ్మాండమైనది
ఇండియాలో నాన్‌ఫెరస్ లోహములు, మిశ్రమలోహములు తయారుచేయు బ్రహ్మాండమైన సంస్థ!

ఇండియాలో తయారుచేయబడినవాటికంటె తదితరమైన సగము తయారైన నాన్ ఫెరస్ లోహములను దిగుమతిచేయుటకు యేజంట్లను నియమించుచు ఇండియా గవర్నమెంటువారు యిటీవల ప్రకటించిన ప్రచురణసందర్భమున, మేము తయారుచేయగలుగు నాన్ ఫెరస్ లోహములను సంతోషపూర్వకముగా తెలియపరచుచున్నాము.

కడ్డీలు, బారులు: ఇత్తడి, నావల్‌బ్రాస్, లెడెడ్‌బ్రాస్, మాంగనీస్‌బ్రాంజి. రాగి, ఆర్సెనికల్ కాపర్, 3" వయామీటరువరకు రోలుచేసినవి, లాగినవి, కడ్డీలు బారులుగా తయారు చేసినవి, యెలెక్ట్రికల్‌పనులకు సుంద్రంగాను, నలుచదరంగాను, ఆరుమూలలుగాను, ముఖ్యంగా బస్ బారులు, అల్ట్రింగ్‌స్ట్రిడ్ వగైరాలు.

రేకులు: ఇత్తడి, రాగి, ఫాస్ఫర్‌బ్రాంజి, సీసం, జింకరేకులు 40 ఎస్, డబ్లియు. జి. వరకు.

తీగలు: ఇత్తడి, రాగి, ఫాస్ఫర్‌బ్రాంజి, సీసం, రేడియో యేరియల్ డి.సి.సి., డి.ఎస్.సి. తీగలు 30 ఎస్.డబ్లియు.జి. వరకు.

మిశ్రలోహములు: ఫిరంగిలోహం, ఫాస్ఫర్‌బ్రాంజి, లెడ్‌బ్రాంజి, హార్డ్ లెడ్, ఫాస్ఫర్‌కాపర్, ఫాస్ఫర్ టిన్, సుద్దలు పోత పోసినవి, సాలిడ్ మరియు కోర్డుకడ్డీలు, టిన్ సోల్డర్లు, తైపుమెటలు, యాంటిఫ్రిక్షన్ మెటల్సు.

రాగి అండ్ ఇత్తడి ట్యూబింగులు: అధ్యాసరళ జయప్రదంగా వున్నవి. ఖరీదుగా తయారు చేయబడుచున్నవి.

ముఖ్యమైన ప్రజావసరములను గూడ తయారుచేయగల శక్తి
గవర్నమెంటువారు యిచ్చిన అనేకములగు ఆర్డర్లను నిర్వహించుటే కాక, ముఖ్యమైన ప్రజావసరములనుగూడ తీర్చుటకు శక్తి కలిగియున్నాము.

K BRAND NON-FERROUS METALS AND ALLOYS
"K బ్రాండ్" నాన్ ఫెరస్ పరికరము మిశ్రలోహములను సంబంధించిన వాటి కన్నిటికి శ్రేష్ఠతను గుర్తు. "కే" పరుమొక్క ప్రతిలోహము మిశ్రలోహము, నిరంతర పరిశోధన, అనుభవపరిశీలనముగా తయారు చేయబడినవి.

స్థానమునుండి దెలివరికి, ఫార్వార్డు దెలివరికి, మీరు కావలసిన వాటికి ఆర్డరు పంపుడు.

KAMANI METAL REFINERY & METAL INDUSTRIES, LTD.